జనరాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 2 సంచిక - 21 | పక్షపత్రిక | నవంబరు 1-15, 2011




## ఎన్నికల్లో నగదు వార్తలు

## తొలి అనర్హత వేటు





## లోక్‌సత్తా పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం







జన రాజకీయం కోసం...

లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక నవంబరు 1-15,2011

సంపుటి - 2 సంచిక - 21

## లోపలి పేజీల్లో...


నగదువార్తలు ................................... 5

కొత్త ప్రత్యామ్నయం........................... 7

పోరాడే వారికి సంయమనం............. 9

ద్వేషం వివక్ష లేని సమాజం................. 10

పట్టణంలో ఆస్థి పన్ను......................... 11

ఆస్థి పన్నుకు వ్యతిరేకంగా.................. 13

చెరుకు రైతులు................................ 17

జె.పి. అసెంబ్లీ ప్రసంగాలు.................... 18

మానవాభివృద్ధి సూచిక........................ 23

రాష్ట్రంలో గ్రామీణ విద్య....................... 24

భారత్‌లో పేదరికం............................ 26

రాష్ట్రంలో నిరక్షరాస్యులు.................... 27

మాతా శిశుసంరక్షణ........................ 28

నల్ల కుబేరులు................................ 29

ఉమ్మడి ప్రవేశ వైద్యం......................... 30

జిల్లాల సమాచారం........................... 31



## సంపాదకవర్గం

**డా॥ జయప్రకాష్ నారాయణ్**
ప్రధాన సంపాదకులు

**డి.వి.వి.యస్. వర్మ**
సంపాదకులు

సంపాదక వర్గం
జి. రాజారెడ్డి
బండారు రామ్మోహన్‌రావు
కొంగర గంగాధరరావు
కె.వి. కుటుంబరావు
సి.హెచ్.ఎస్. మాధవరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి
డి.టి.పి : జ్యోతి తాటి
ఫొటోలు : ఎన్. సంజీవ్ కుమార్


# చిత్తశుద్ధిలేని "యువ" పూజ

## సంపాదకీయం

కొత్త తరానికి కొత్త రాజకీయం అన్న నినాదంతో పుట్టింది లోక్‌సత్తా పార్టీ. వివక్షకు గురౌతున్న యువత, ఎదిగే అవకాశాలు లేని యువత, నైపుణ్యాలు లేక ఉపాధి దక్కని యువత, నిబద్ధత వున్నా ధనరాజకీయంలో, వారసత్వ రాజకీయంలో అవకాశాలు చిక్కని యువతలో అసహనం పెరుగుతున్నది. నైరాశ్యం నెలకొంటున్నది. అందుకే ప్రతి ఉద్యమంలో యువత తన తిరుగుబాటును ప్రదర్శిస్తున్నది.

ఇలాంటి యువతకు ఉజ్వల భవిష్యత్తును కల్పించడం నిజమైన రాజకీయం. పుట్టిన ప్రతిబిడ్డకీ డబ్బుతో, కులంతో పేదరికంతో నిమిత్తం లేకుండా ఎదిగే అవకాశాలు కల్పించడం మంచి రాజకీయం. విద్యావ్యవస్థని జీవితానికి, సమాజానికి వినియోగపడే సాధనంగా తీర్చిదిద్దడం ద్వారా యువతని ప్రయోజకుల్ని చెయ్యడం ఉత్తమ రాజకీయం. అలాగే యువతకి శిక్షణనిచ్చి నిబద్ధత, సామర్థ్యం గలవారిని రాజకీయాలలో కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా యువత తమ భవిష్యత్తును తామే తీర్చిదిద్దుకోడానికి ద్వారాలు తెరవడం అత్యంత అవసరం. ఈ నినాదాలను యువత ముందు పెట్టింది. లోక్‌సత్తా పార్టీ. యువశక్తిని దేశపునర్నిర్మాణంలో భాగస్వాములని చెయ్యడానికి చేస్తున్న సంకల్పం ఇది.

యువతరానికి ఎదిగే అవకాశాలు కల్పించడంలో, వారసులనే యువనాయకత్వంగా చూపించే దగాకోరు రాజకీయంలో ఆరితేరిన తెలుగుదేశం, కాంగ్రెస్‌పార్టీలు ఇప్పుడు చేస్తున్న "యువపూజ" పూర్తిగా చిత్తశుద్ధిలేనిది.

ఎప్పుడో 30ఏళ్ల క్రితం తెలుగుదేశం ఆవిర్భవించినప్పుడు ఎన్టీఆర్ యువతని విశేషంగా ఆకర్షించారు. యువతకి టిక్కెట్లు ఇచ్చారు. అందులో కూడా రాజకీయ కుటుంబ వారసత్వ ఛాయాలు బలీయంగా వున్నాయి. కొత్త ముఖాలు వచ్చినా కొత్త రాజకీయం మాత్రం రాలేదు. యువతకి భరోసానిచ్చే భవిష్యత్తుని నిర్మించే రాజకీయం రాలేదు. ఇప్పుడు చంద్రబాబు దీనిని ప్రస్తావిస్తూ తమ పార్టీ ప్రస్తుతం "ముసలి" వాసనలో వుందని, యువతకు 30 శాతం సీట్లు ఇచ్చి ప్రోత్సహిస్తానని ప్రకటించారు. కేవలం సీట్ల ఎరతో యువతను ఆకర్షించడం కంటే దగా, మోసం మరొకటి వుండదు. పైగా చంద్రబాబు "యువపూజ" అంతా ఆయన కుటుంబంలో, ఆ పార్టీలనేతల కుటుంబవారసుల చుట్టూ తిరుగుతుందనడానికి ఇప్పటికే అనేక దృష్టాంతాలు కనిపిస్తున్నాయి. విధానాలు లేని రాజకీయం యువతకు మంచి భవిష్యత్తును ఇచ్చేది కాదు. కేవలం ఎన్నికల్లో గెలుపు కోసం, యువత ఓట్ల కోసం వేస్తున్న సీట్ల ఎర అంతిమంగా యువత భవిష్యత్తునే బలిగొంటుంది.

మరో పక్క కాంగ్రెస్ యువనేతను భావిప్రధాని అంటున్నది. ఆ పార్టీలో యువ పార్లమెంటు సభ్యులంతా వారసులే. ఆ పార్టీ వారసత్వానికి పట్టుకొమ్మ. వారసుల్ని పెంపొందించడమే తప్ప యువతకు పగ్గాలు ఇచ్చే పార్టీ కాదు.

సంప్రదాయ పార్టీలలో ఎంచుకోడానికి మిగిలింది ఏమీ లేదు కొత్త దారితొక్కడం తప్ప యువతకు మరో మార్గం లేదు. లోక్‌సత్తా కొత్తరాజకీయానికి వారే ఊపిరి కావాలి. పార్టీ పగ్గాలు చేపట్టడానికి ముందుకు రావాలి. ■





## లోక్‌సత్తా పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం







## పర్యావరణానికి హాని - మానవాళి మనుగడకే ముప్పు




*Indianink* సౌజన్యంతో...

# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**
ఇం.నం. 5-10-180/ఎ&ఎ1,
బ్యాంఢ్ లేన్స్, హిల్‌ఫోర్ట్ రోడ్,
హైదరాబాద్ - 500 004,
ఫోన్: 040-2323 1818
accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: 040-2323 1818.
సెల్ : 80085 07934

విడి ప్రతి : రు. 10 ,
ఏడాది చందా : రు. 200
మూడేళ్ళ చందా : రు. 500

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# నగదు వార్తలపై ఎన్నికల కమిషన్ తొలివేటు

- డి.వి.వి.యస్.వర్మ

**2011**అక్టోబరు 20వ తేదీ మన ప్రజాస్వామ్య ఎన్నికల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. పోటీచేసే అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో నగదు వార్తల వినియోగం మీద తొలివేటు పడింది. నగదు వార్తల ఆధారంగా ఎన్నికల కమీషన్ ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చింది.

2007లో ఉత్తరప్రదేశ్ శాసనసభకు ఎన్నికలు జరిగాయి. బిసౌలీ నియోజకవర్గం నుండి ఉమ్లేష్‌యాదవ్ గెలుపొందారు. ఆమె ఎన్నిక చెల్లదని ఎన్నికల కమీషన్ తీర్పు చెప్పింది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ శాసనసభ గడువు ముగింపుదశకు వచ్చింది. ఈ తీర్పువల్ల ఉమ్లేష్‌యాదవ్ తన పదవీకాలాన్ని కోల్పోయేది కేవలం నాలుగు నెలలు మాత్రమే, పదవీకాలంరీత్యా ఈ తీర్పు ప్రభావం పరిమితమైందే. అయినా ఈ తీర్పుకు అపరిమితమైన ప్రాధాన్యత వుంది. సమీప భవిష్యత్తులో నగదు వార్తలలో చిక్కుకున్న అనేకమంది ప్రజా ప్రతినిధులను అనర్హులుగా ప్రకటించడానికి ద్వారాలు తెరిచింది. పైగా ఈ తీర్పు ఇచ్చిన తేదీ నుండి మూడేళ్ళపాటు ఆమె తిరిగి శాసనసభ ఎన్నికల్లో గాని, పార్లమెంటు ఎన్నికల్లో గాని, శాసనమండలి ఎన్నికల్లో గాని పోటీ చెయ్యకుండా అనర్హత వేటు కూడా వేసింది. ఈ తీర్పు పర్యవసానంగా పదవులు కోల్పోయేవారు తిరిగి పోటీ చేయకుండా ద్వారాలు మూసివేసింది.

ఉమ్లేష్ యాదవ్ ఉత్తరప్రదేశ్‌లోని రాష్ట్రీయ పరివర్తన్‌దళ్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆమె భర్త డి.పి. యాదవ్ ఆ పార్టీకి రాష్ట్ర అధ్యక్షులు. డి.పి.యాదవ్ సారాకింగ్‌గా, కోట్లకు పడగలెత్తిన సంపన్నుడుగా, నేరచరితగలవాడుగా ప్రసిద్ధికెక్కాడు. వీరి పుత్రరత్నం వికాస్ యాదవ్. నితిష్ కటారియా హత్యకేసులో జైలుకెళ్లిన వాడు. మన రాజకీయాలలో ధనబలానికి, అక్రమార్జనకీ, కండబలానికి వీరు నిజమైన ప్రతీకలుగా వున్నారు.

భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ యస్.వై. ఖురేషీ, సహ ఎన్నికల కమీషనర్లు వి.యస్.సంపత్, హెచ్.ఎస్.బ్రహ్మలు ఇచ్చిన ఈ తీర్పు రాజకీయవర్గాలలో వణుకు పుట్టిస్తున్నది.

ఇదే తరహా నగదు వార్తల అక్రమ ప్రచారంలో మహారాష్ట్ర ముఖమంత్రి అశోక్‌చౌహాన్, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి మధుకోడాలపై వచ్చిన ఫిర్యాదులు ఎన్నికల కమిషన్ విచారణలో వున్నాయి. చౌహాన్‌పై నగదు వార్తల వినియోగంతోపాటు, దాని ఖర్చును చూపించలేదన్న అభియోగాలున్నాయి. అలాగే మధుకోడా కూడా 2009 పార్లమెంటు ఎన్నికలలో నగదు వార్తల వినియోగం, ఖర్చు చూపకపోవడం వంటి ఆరోపణలు



ఎదుర్కొంటు న్నారు. ఇప్పుడు ఎన్నిక రద్దు, అనర్హత వేటుకు గురైన ఉమ్లేష్ యాదవ్ కేసుతో సరిపోల్చదగినవిగా వున్నాయి. ఈ కేసులలో కూడా ఎన్నికల కమిషన్ వేరుగా తీర్పు చెప్పే అవకాశం కనిపించడం లేదు.

ఉమ్లేష్ యాదవ్ కేసు పర్యవసానాలు ఇక్కడితో ఆగేవిగా లేవు. ఈ కేసు నడిచిన క్రమాన్ని ఒకసారి పరిశీలించుకుందాం. ఉత్తరప్రదేశ్‌లోని బిసౌలీ నియోజకవర్గం నుండి ఉమ్లేష్ యాదవ్‌తో యోగేంద్రకుమార్ పోటీ చేశారు. ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత రోజు దైనిక్ జాగరణ్, అమర్ ఉజాలా పత్రికలు ఉమ్లేష్ యాదవ్‌ను కీర్తిస్తూ నగదు వార్తలను ప్రచురించాయి. చివరిరోజు జరిగిన ఈ ప్రచారం తనకు నష్టం కలిగించిందని యోగేంద్ర కుమార్ ఆ రెండు పత్రికల పైనా ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా ప్రెస్‌కౌన్సిల్ విచారణ జరిపింది. ఆ రెండు పత్రికలు

తాము ప్రచురించిన వార్తలను అడ్వర్‌టైజ్‌మెంట్లు గానే పరిగణించాలని, దానికింద "ఎడివిటి" ని ప్రచురించామని పేర్కొన్నాయి. అయితే ప్రెస్‌కౌన్సిల్ తన ఎంక్వరీ కమిటీ నివేదిక ఆధారంగా ఆ రెండు పత్రికల ప్రకటనలను నైతిక విరుద్ధమైనవిగా తేల్చిచెప్పింది. తప్పుడు వార్తలకు అడ్వర్‌టైజ్ మెంటు ముసుగు తగిలించడం అనైతికమని పేర్కొంది. గెలుపొందిన ఉమ్లేష్ యాదవ్ నగదు వార్తలకు పాల్పడినట్లు ప్రకటించింది. ప్రెస్‌కౌన్సిల్ అంతటితో ఆగకుండా తన నివేదికను, తదుపరి చర్యలనిమిత్తం భారత ఎన్నికల కమీషన్‌కు పంపించింది.

ప్రెస్ కౌన్సిల్ నివేదిక ఆధారంగా చేసుకుని యోగేంద్రకుమార్ ఫిర్యాదు పై ఎన్నికల కమీషన్ విచారణ ప్రారంభించింది. ఆ రెండు పత్రికలు తమ వాదనలకు అనుకూలంగా ఉమ్లేష్‌యాదవ్ భర్త డి.పి.యాదవ్ తమ అడ్వర్‌టైజ్‌మెంట్లకు చెల్లించిన మొత్తాలను 8000 రూపాయలు 19,550 రూపాయలు 21,000 రూపాయలు చెల్లించినట్లు తెలియజేశాయి. అయితే ఈ మొత్తాలను ఉమ్లేష్ యాదవ్ తన ఎన్నికల ఖర్చులో చూపించలేదు. తప్పుడు లెక్కలు ఇచ్చినందుకు ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 77 కింద ఆమె ఎన్నిక చెల్లదని సెక్షన్ 10ఎ కింద ఎన్నికల్లో పోటీకి మూడేళ్లు అనర్హురాలని తీర్పు చెప్పింది.

మొత్తం మీద అటు ప్రెస్‌కౌన్సిలు, ఇటు ఎన్నికల కమీషన్ నగదు వార్తలమీద నమోదుకాని ఎన్నికల ఖర్చు మీద వేటు వేశాయి. నగదు వార్తల తీగలాగితే డొంకంతా కదిలే పరిస్థితి కనిపిస్తున్నది. 2009లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలలో నగదు వార్తల విశ్వరూపాన్ని మనం చూశాం. ఉత్తర ప్రదేశ్‌లో కేవలం కొన్ని వేల రూపాయలు మాత్రమే నగదు వార్తలతో చేతులు మారితే మన రాష్ట్రంలో కోట్ల రూపాయలు చేతులు మారినట్లు కనిపిస్తున్నది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీచేసిన లోక్‌సత్తా అభ్యర్థి పర్చా కోదండరామారావు హైకోర్టులో నగదు వార్తలపై కేసును వేశారు. అది ఇంకా వాయిదాల మధ్య తిరుగుతున్నది. నిజానికి ఆంధ్రప్రదేశ్‌లో పోటీచేసిన అభ్యర్థులలో 70, 80 శాతం మంది నగదు వార్తలతో పోటీ పడ్డారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ శ్లాఘనీయమైన కృషి చేసింది. వివిధ నియోజకవర్గాలలో నగదు వార్తలను సేకరించి ప్రెస్‌కౌన్సిలుకు నివేదించింది. సభలు, సమావేశాలు సెమినార్ల ద్వారా నగదు వార్తల బండారాన్ని వెలుగులోకి తెచ్చింది. నిజానికి ఈ నివేదికల ఆధారంగానే ప్రెస్‌కౌన్సిలు దీనిపై సమగ్ర విచారణ జరిపి కొన్ని నిర్ధారణలకు వచ్చింది. నగదు వార్తలకు నిర్వచనాన్ని ఇచ్చింది. డబ్బుకోసం వార్తల సృష్టిగా దానిని పేర్కొంది. ప్రింటుమీడియా, ఎలక్ట్రానిక్ మీడియా దేనిలోనైనా నగదు రూపంలో, వస్తురూపంలో ప్రతిఫలం పొంది చేసే ప్రకటనలు, విశ్లేషణలు దీనికిందకు వస్తాయని స్పష్టం చేసింది. రాజకీయాలలో పెచ్చరిల్లిన ధన ప్రభావంలో మీడియా కూడా పాలు పంచుకోవడాన్ని తప్పుపట్టింది.

ప్రజాస్వామ్యంలో పరిజ్ఞానంతో ఓటు వెయ్యడం దాని పరిణతికి చిహ్నం. అలాంటి పరిజ్ఞానాన్ని ప్రింటుమీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ఓటర్లకు అందించాలి. కాని నగదు వార్తలు తప్పుడు సమాచారాన్ని అందిస్తాయి. లేదా వక్రీకరించిన సమాచారాన్ని అందిస్తాయి. ఇది ఓటర్లలో గందరగోళాన్ని కలిగిస్తుంది. ఓటర్ల అభీష్టాన్ని పెడమార్గం పట్టిస్తుంది. ఇది కేవలం డబ్బుల సమస్యగా చూడకూడదు. ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే ప్రక్రియగా, హాని చేసే చర్యలుగా అందరూ గుర్తించాలి.

ఎన్నికల ఖర్చు నుండి తప్పించుకోడానికి అభ్యర్థులకి ఇది సాధనం కాకూడదు. నగదు వార్తల ఖర్చును చూపించకుండా వుండడం పరిపాటి అయింది. ఇది అభ్యర్థుల మధ్య సమాన స్థితి పోటీని దెబ్బతీస్తుంది. మొత్తంమీద స్వేచ్ఛాయుతమైన, సమానపోటీ స్థితి ఎన్నికలకు విఘాతం కల్పిస్తుంది. దీనిపై వేటు వెయ్యడం ఆహ్వానించదగ్గ పరిణామం.

ఎన్నికల కమిషన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్ని నిబంధనలు రూపొందిస్తున్నా అభ్యర్థుల అక్రమ వ్యయాన్ని అరికట్టలేక పోతున్నది. అభ్యర్థులు ఇచ్చే లెక్కలన్నీ తప్పుడు లెక్కలుగానే వుంటున్నాయి. ఎన్నికల్లో గెలుపుకోసం కోట్లు గుమ్మరిస్తున్నారు. మద్యం పంపిణీకి, ఓట్ల కొనుగోళ్లకి, ఇతర ప్రలోభాలకి, కార్యకర్తలను సంతృప్తిపర్చడానికి విచ్చలవిడిగా ఖర్చుపెడుతున్నారు. ఇప్పుడు నగదు వార్తలను దానికి అదనంగా జత కలిపారు. అందుచేత నగదు వార్తల మీద, తప్పుడు లెక్కల మీద వేటువేసినంత మాత్రాన ఈ ఎన్నికల వ్యవస్థ చక్కబడదు. ఎందుకంటే ఒక నియోజకవర్గంలో గెలుపుఓటములు మీదే అభ్యర్థుల భవిష్యత్తునీ, పార్టీల భవిష్యత్తునీ తేల్చి వేసే ఎఫ్.పి.టి.పి. ఎన్నికల వ్యవస్థ వల్ల ఈ పోటీ వికృతంగా మారింది. ఈ ఎన్నికల వ్యవస్థ వున్నంతకాలం ఎన్నికల్లో అవినీతి, అక్రమాలు తప్పనిసరి జాడ్యాలు అవుతాయి. అభ్యర్థులు, పార్టీలు దొంగదారులు వెతుకుతూనే వుంటారు. ఈ ఎన్నికల వ్యవస్థని వదిలించుకోవాలి. మెరుగైన దామాషా పద్ధతి ఎన్నికల వ్యవస్థను సాధించుకోవడమే ఉత్తమమైన పరిష్కారం కాగలదు. ■

# కొత్త ప్రత్యామ్నాయానికి లోక్‌సత్తా వ్యూహం

## కాకినాడ కార్యవర్గం సమావేశం విశేషాలు...

రాష్ట్రంలో ఒక కొత్త ప్రత్యామ్నాయ వేదికను రూపొందించాల్సిన ఆవశ్యకతను ఒంగోలులో అక్టోబరు 8,9 తేదీలలో జరిగిన లోక్‌సత్తా పార్టీ 5వ వార్షికోత్సవ సభ గుర్తించింది.

దీనికి కొనసాగింపుగా నవంబరు 22,23 తేదీలలో కాకినాడలో జరిగిన కార్యవర్గ సమావేశం ఈ నూతన ప్రత్యామ్నాయానికి గల అవకాశాలను, కలిసి వచ్చే తరగతులను, సాగించాల్సిన కార్యకలాపాలను, చేపట్టాల్సిన సంస్థాగత అంశాలను సుదీర్ఘంగా చర్చించి వ్యూహరచనకు నాంది పలికింది. కొత్త ప్రత్యామ్నాయ నిర్మాణంలో కాకినాడ సమావేశం ఒక మైలురాయిగా మిగిలి పోతుంది. అంతటి ప్రాముఖ్యత గల నిర్ణయాలను అది తీసుకుంది.

### 1. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు :

కాకినాడ సమావేశం రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపైనా, రాజకీయపార్టీల తీరుతెన్నుల పైనా, ఓటర్ల తీర్పులలోని అంతరార్థంపైనా లోతైన చర్చ చేసింది. కొత్త ప్రత్యామ్నాయానికి ఏ ఏ అంశాలలో ఎలాంటి అవకాశాలున్నదీ పరిశీలించింది. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోడానికి చేపట్టవలసిన నినాదాలనూ, కార్యకలాపాలను గుర్తించింది.

### 2. వివిధ తరగతుల ప్రజలు - ప్రజాసమస్యలు

సమాజంలోని వివిధ తరగతుల ప్రజలు వారి ఆంకాక్షలమీద విశ్లేషణ చేసింది. లోక్‌సత్తాకు విస్తృతమైన ఆదరణ వున్న తరగతుల సమస్యలను ప్రత్యేకించి విశ్లేషించింది వివిధ తరగతులను వారి సమస్యల ఆధారంగానూ, అవినీతి, మద్యం, పౌరసేవలకు సంబంధించిన సమస్యల ఆధారంగా వివిధ తరగతలను సమీకరించే ద్విముఖ వ్యూహాన్ని చేపట్టాలని నిర్ణయించింది.

### 3. ప్రజాకార్యకలాపాలు

ప్రజల్ని కొత్తప్రత్యామ్నాయ వేదికలో భాగాస్వాముల్ని చెయ్యడంలో ప్రజాకార్యక్రమాలదే కీలక పాత్రగా భావించింది. పట్టణాలలో, మండలాలలో అలాంటి కార్యకలాపాలను నిర్వహించడానికి తన శక్తియుక్తులన్నింటినీ కేంద్రీకరించాలనీ భావించింది.






ప్రజాకార్యకలాపాలు నిర్వహించే పార్టీగా, ప్రజాసమస్యల పరిష్కారానికి వేదికగా రూపొందించాలని నిర్ణయించింది.

### 4. సంస్థాగత విస్తరణ

రాజకీయాల పట్ల ఆసక్తిగల వారికి, ప్రత్యేకించి యువతను రాజకీయాలలోకి ఆహ్వానించి, శిక్షణ ఇచ్చి, నాయకులుగా, పోటీచేసే అభ్యర్థులుగా అన్ని స్థాయిలలో తీర్చిదిద్దాలని లోక్‌సత్తా పార్టీని సంస్థాగతంగా యువతరం పార్టీగా రూపొందించడానికి చర్చలు తీసుకోవాలని నిర్ణయించింది. పార్టీలో కేవలం అవకాశాలేకాకుండా పార్టీ పగ్గాలు యువతకు అప్పగించడానికి చర్యలు తీసుకోవాలని భావించింది.

సంస్థాగత విస్తరణకు నియోజకవర్గాన్ని కేంద్ర బిందువుని చెయ్యాలని, ప్రజాకార్యకలాపాలకు, పట్టణాలను, మండలాలను కేంద్రస్థానాలు చెయ్యాలని అందుకు అనుగుణంగా పార్టీ →

సంస్థాగత విస్తరణకు చర్యలు తీసుకోవాలని భావించింది. రాష్ట్రస్థాయిలో ఏర్పాటైన ఉపసంఘాల కార్యకలాపాలన్నీ ఈ నిర్ణయాలకు అనుగుణంగా తమ కార్యకలాపాలను నిర్దిష్టపర్చుకోవాలని భావించడం జరిగింది.

## యువతకు ఆశాకిరణం లోక్‌సత్తా పార్టీ

**భానుగుడి సెంటర్ :** అవినీతి వ్యతిరేక వ్యవస్థను నిర్మించగలిగేది. యువత ఆశలను నెరవేర్చేది కేవలం లోక్‌సత్తా మాత్రమేనని ఆ పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. కాకినాడలోని కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు కార్యాలయంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్రకార్యవర్గ సమావేశం నిర్వహించారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకుంటూ 2014 ఎన్నికల్లో అధికారాన్ని సాధించడానికి కార్యకర్తలందరూ నడుం బిగించాలని లోక్‌సత్తా పార్టీ నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు సాగిన ఈ చర్చాగోష్టిలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్ష, కార్యదర్శులు పలు అంశాలపై కూలంకషంగా చర్చించారు. 2009 ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రముఖ రాజకీయ నాయకులు చేసిన సర్వే ఆధారంగా వచ్చిన సమాచారాన్ని పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పార్టీ కార్యవర్గ సభ్యులకు వివరించారు. అనంతరం పలు జిల్లాల నుంచి వచ్చిన నాయకులు మూడు బృందాలుగా విడిపోయి పలు అంశాలపై చర్చించాయి. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో లోక్‌సత్తా పార్టీకి బలమైన స్థానాన్ని సంపాదించుకోగల సత్తా ఉందని, దీనికి జాతీయస్థాయిలో అవినీతి వ్యతిరేక పోరాటాలు ఉధృతం కావడం, చట్ట యంత్రాంగాలు బలోపేతం కావడం వంటి అంశాలున్నాయన్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ బలహీనపడడం, తేదేపా పుంజుకోలేకపోగా విశ్వసనీయత కోల్పోవడం, ప్రరాపా కాంగ్రెస్‌లో విలీనం కావడం వల్ల లోక్‌సత్తాకు అవకాశాలున్నాయని కార్యవర్గం తేల్చింది.

## పార్టీల నియంత్రణ చట్టం రావాలి : జేపీ

**కాకినాడ :** నేతల కబంధహస్తాల నుంచి ప్రజలను కాపాడేందుకు జాతీయ స్థాయిలో రాజకీయ పార్టీల నియంత్రణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జయప్రకాష్‌నారాయణ్ పేర్కొన్నారు. లోక్‌సత్తా రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు కాకినాడలో రెండురోజుల పాటు నిర్వహించారు. సమావేశ తీర్మానాలను ఆయన విలేకరులకు వివరించారు. ప్రస్తుతం దేశంలో ఉన్న అనేక పార్టీలు అధికార ముసుగులో ప్రజలను దోచుకుంటున్నాయన్నారు. దీన్ని నియంత్రించేందుకు సీబీఐ. ఏసీబి, సీబీసీఐడీ వంటి సంస్థలకు స్వయం ప్రతిపత్తి కల్పించి ప్రత్యేక కోర్టులో ఏర్పాటు చేయడం, నిబద్ధత, నిజాయితీ కలిగిన వారితో స్వతంత్ర ప్రాసిక్యూటర్లను ఏర్పాటు చేయడం ఎంతో అవసరమన్నారు. ఈ దిశగా కేంద్ర ఎన్నికల సంఘాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో తీర్మానించామన్నారు.

**కాకినాడ సమావేశంపై పత్రికల్లో వార్తలు**

## 'పోలవరం'ను రాజకీయం చేయవద్దు

**కాకినాడ :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని రాజకీయ సమస్యగా చూడొద్దని లోక్‌సత్తా అధినేత డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు. పార్టీ సమావేశాల్లో పాల్గొనేందుకు తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన కాకినాడలో విలేఖరులతో మాట్లాడారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు టెండర్లపై వివాదం నెలకొన్నదని, టెండర్ల ఆమోదంపై సాంకేతికంగా రంధ్రాన్వేషణ జరుపకుండా అనుభవాన్ని పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. గోదావరి జలాలు వృధాగా పోతున్నాయని, ఈ జలాలను కృష్ణా డెల్టాకు తరలించాలన్నారు. కృష్ణానీటిని నాగార్జున సాగర్ నుండి తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు కేటాయించడం ద్వారా అవి అభివృద్ధి చెందుతాయని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎంతో అవసరమని జేపీ చెప్పారు. లోక్‌సత్తా పార్టీ ఆవిర్భావం నుండి రాజకీయ నాయకుల అవినీతిపై పోరాటాన్ని సాగిస్తోందన్నారు. రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రిపై వచ్చిన అవినీతి ఆరోపణపై ప్రస్తుతం సిబిఐ విచారణ జరుగుతోందని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వచ్చిన ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులపై అవినీతి ఆరోపణలు వస్తే ఆ ఆరోపణలపై న్యాయస్థానాలు సుమోటోగా కేసులు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నేతల అవినీతిపై త్వరితగతిన విచారణ జరిపించేందుకు ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటుచేసి హైకోర్టు న్యాయమూర్తిస్థాయి హోదా కలిగిన న్యాయమూర్తులచే సమగ్ర విచారణ జరిపించి, ఆరోపణలు రుజువైన నేతలకు కఠిన శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన రాజకీయ నాయకులను కటకటాల వెనక్కి నెట్టడం ద్వారా ప్రజల్లో ప్రజాస్వామ్యం పట్ల నమ్మకాన్ని న్యాయస్థానాల పట్ల విశ్వాసాన్ని కలిగించాలని కోరారు. ■

# పోరాడే వారికి సంయమనం అవసరం

## లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సందర్భంగా జేపీతో ఈనాడు- ఈటీవీ ఇంటర్వ్యూ

♦ **అన్నాహజారే బృందంలో చీలికలు వస్తున్నాయన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీనిప్రభావం జన లోక్‌పాల్‌పై పడే అవకాశం ఉందా?**

**జేపీ**: చీలికల ప్రభావం జనలోక్‌పాల్ బిల్లుపై ఉండదు. పార్లమెంటరీ కమిటీ ముందు మిత్రులతో కలసి సాక్ష్యం ఇచ్చా. లోక్‌సత్తా ఆధ్వర్యంలో అన్నాహజారే బృందం సభ్యులు, పౌరసమాజం సభ్యులు, న్యాయనిపుణులు ఇలా అందరితో కలిసి జనలోక్‌పాల్ బిల్లుపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించాం. మా పార్టీ సూచన మేరకు జస్టిస్ వెంకటాచలయ్య, డాక్టర్ శర్మలను పార్లమెంటరీ కమిటీ పిలిచి మాట్లాడింది. ప్రధాని మన్మోహన్ ప్రకటన చేశారు. వచ్చే శీతాకాల సమావేశాల్లో బిల్లు కూడా ప్రవేశపెడతామన్నారు. ఈ విషయంపై అన్ని పార్టీలు ప్రభుత్వానికి కొంత సమయం ఇచ్చాయి. అందువల్ల బలమైన లోక్‌పాల్ బిల్లు వస్తుందని ప్రగాఢంగా నమ్ముతున్నా. ఈ నేపథ్యంలో అన్నాహజారే వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అవినీతిపై పోరాడేవారికి తొందర పాటుతనం పనికిరాదు. మచ్చలేకుండా ఉండడం ఎంత ముఖ్యమో... దానిపై ప్రజల్లో విశ్వాసాన్ని చూరగొనడం కూడా అంతే ముఖ్యం 'గాజు ఇంట్లో ఉండి గడ్డ వేస్తే మన ఇల్లు దెబ్బతింటుంది.' అవసరమైతే ప్రజాస్వామ్య పార్టీలను నిలదీయాలే తప్ప అందర్నీ దుర్మార్గులుగా చూడకూడదు. బిల్లు రాకుంటే మీ అంతుచూస్తాం అంటూ అన్నాహజారే హూంకరించడం పద్ధతి కాదు. దీనివల్ల లక్ష్యం దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఉద్యమకారులకు ఓపిక లేకపోతే ఇటువంటి వివాదాలు, విమర్శలే చుట్టుముడతాయి.

♦ **అన్నా బృందం సభ్యులపై తరచుగా దాడులు జరుగుతున్నాయి. నిరోధించాలంటే ఏంచేయాలి?**

**జేపీ** :ఇటువంటి దాడులు చేయడం ఏ రకంగానూ క్షమార్హం కాదు. సభ్యుడు ప్రశాంత్‌భూషణ్‌కూ రక్షణ అవసరం ఉంది. కాశ్మీర్‌లో రెఫరెండమ్ గురించి ప్రశాంత్ భూషణ్ చేసిన వ్యాఖ్యలను మాత్రం లోక్‌సత్తాయే కాదు దేశంలో అధికశాతం మంది వ్యతిరేకిస్తున్నారు.

♦ **విదేశాల్లో పేరుకుపోతున్న నల్లధనాన్ని ఏవిధంగా రప్పించవచ్చని భావిస్తున్నారు?**

**జేపీ** :అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక ఒప్పందంపై భారత్‌తో పాటు పలు దేశాలు సంతకాలు చేశాయి. మనం కచ్చితంగా సమాచారం ఇస్తే అక్రమార్కులు ఎంత డబ్బుదాచారో చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. అంతర్జాతీయ సమాజంలో మనదేశానికి ప్రత్యేక గుర్తింపు ఉన్నందున అటువంటి సమాచారం కోరితే తప్పక అవతలివారు స్పందిస్తారు. మనదేశంలో మాత్రం అందుకు తగ్గ యంత్రాంగం లేదు. దానిని మెరుగుపర్చుకోవాలి.

♦ **సహచట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి మీరిచ్చే సూచన?**

**జేపీ** :సమాచార హక్కుచట్టాన్ని రూపకల్పన చేసిందే నేను ఇది పదేళ్ల పోరాట ఫలితం. దీని ద్వారా ఇప్పటికే పలు కుంభకోణాలు వెలు చూస్తున్నాయి. చట్టం అమలులో మాత్రం కొన్ని సాంకేతిక లోపాలు ఉన్నాయి. వీటిని అధిగమిస్తే ఫలితం ఉంటుంది.

♦ **రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోనైనా పొత్తులుంటాయా?**

**జేపీ** :ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉంది. పొత్తుల గురించి ఆలోచించడం లేదు. మా పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలతో ఏకీభవించి మాతో పొత్తుపెట్టుకోవడానికి వస్తే మాత్రం పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మాకు అనువుగా మారుతున్నాయి. కాంగ్రెస్ రెండుగా చీలిపోయింది. ప్రధాన ప్రతిపక్షం తేదేపా ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది. జగన్‌పార్టీ సంగతి అందరికీ తెలిసిందే. ఈ పరిస్థితుల్లో కొత్తతరం రాజకీయాలతో ముందుకు వెళుతున్న లోక్‌సత్తాయే ప్రత్యామ్నాయ శక్తిగా ఉంటుందన్న నమ్మకం ప్రజల్లో ప్రగాఢంగా ఉంది.

♦ **లోక్‌సత్తా ప్రాధాన్యాంశాలేంటి?**

**జేపీ** :ఎనిమిది అంశాలతో ఎజెండా రూపొందించాం. అందులో వ్యవసాయం, విద్య, మద్యనియంత్రణ, అవినీతిపై పోరు, యువతకు ఉపాధి, ఆరోగ్యం, పించన్లు, మౌలిక సదుపాయాలు వంటివాటికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. ■

# ద్వేషం, వివక్ష లేని సమాజాన్ని నిర్మిద్దాం: జేపీ



కులం, మతం, ప్రాంతం, భాష పేరుతో ఎటువంటి ద్వేషం, వివక్షలేని సమాజాన్ని నిర్మించేందుకు పునరంకితం కావాలని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రజలకు పిలుపునిచ్చారు.

**నవంబరు1 రాష్ట్ర అవతరణ దినోత్సవం**

రాష్ట్రావతరణ సందర్భంగా మంగళవారం ఇక్కడ పార్టీ ప్రధాన కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేసిన అనంతరం జేపీ మాట్లాడుతూ... అనేక సంక్లిష్టతలు, లెక్కకు మించిన వైవిధ్యాలు ఉన్నా ఈవేళ భారతదేశం ఒకటిగా, సమైక్యంగా నిలబడిందంటే ఆ ఘనత భారత రాజ్యాంగ నిర్మాతలదేనన్నారు. భాష, సంస్కృతిలోని భేదాల వల్ల శ్రీలంక, బెల్జియం, కెనడా దేశాలు సుదీర్ఘ అలజడులకు లోనైతే, పాకిస్తాన్, యుగోస్లావియా, సోవియెట్ యూనియన్ వంటి దేశాలు ముక్కలయ్యాయని, ఆ దేశాలతో పోల్చిచూస్తే భారతదేశం అపూర్వమైన రీతిలో భిన్నత్వంలో ఏకత్వం సాధించిందన్నారు.

నవంబర్ 1, 1956న జరిగిన భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు మనదేశంలో ఆధునిక సమాఖ్య వ్యవస్థ ఏర్పాటుకు నాంది పలికిందని జేపీ అన్నారు. హిందీని దేశం మొత్తానికీ అధికార భాషగా చేయటంపై చెలరేగిన వివాదం దేశంలోని ఒక ప్రాంతం, మరో ప్రాంతం మధ్య చిచ్చుగా మారే పరిస్థితి తలెత్తినప్పుడు... ఆధునిక భారత దార్శనిక నాయకులు హిందీ, ఇంగ్లీషు, ప్రాంతీయ భాషలతో త్రిభాషా సూత్రాన్ని ఎంచుకుని సమస్యను ఎంతో ఒడుపుగా పరిష్కరించారన్నారు.

తెలుగు మాట్లాడుతున్న ప్రజలు రెండు లేదా మూడు ప్రత్యేక రాష్ట్రాలుగా విడిపోవాలనుకుంటే అందుకు రాజ్యాంగబద్ధ పద్ధతులున్నాయని, ఆ క్రమంలో ప్రజల మధ్య విద్వేషాల్ని రెచ్చగొట్టి సామరస్య వాతావరణాన్ని కలుషితం చేయకూడదని జయప్రకాష్ నారాయణ్ అన్నారు.

లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు డి.వి.వి.ఎస్ వర్మ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. పార్టీ నేతలు ఎన్. సరోజాదేవి, భీశెట్టి బాబ్జీ, కె. గంగాధరరావు జేపీతో పాటు వేదిక మీద ఉన్నారు. ■

**స్వీకారం**

**కౌమార బాలికల ఆరోగ్యం**

**డా॥ ఆలూరి విజయలక్ష్మి**




ప్రతుల కోసం
విజయ సమీర పబ్లికేషన్స్
విజయలక్ష్మి నర్సింగ్ హోం 13-1-13 మెయిన్‌రోడ్, సూర్యారావుపేట
కాకినాడ 533 001, 00884-2375881

**స్వీకారం**

**పేషెంట్ చెప్పే కథలు**

**డా॥ ఆలూరి విజయలక్ష్మి**



వెల రూ॥ 45/-

చిరునామా :
విజయ సమీర పబ్లికేషన్స్,
విజయలక్ష్మి నర్సింగ్ హోంమెయిన్ రోడ్,
కాకినాడ 533 001,
00884-2375881

విశాలాంధ్ర బుక్ హౌస్
అన్ని బ్రాంచీలలో దొరుకును

# పట్టణాలలో ఆస్థిపన్ను పెంపకాన్ని లోక్‌సత్తా ఎందుకు వ్యతిరేకిస్తున్నది?

లోక్‌సత్తా పార్టీ పన్నులకి వ్యతిరేకం కాదు. పన్నులు లేకుండా ప్రభుత్వాలు నడవవు. మంచి ప్రమాణాల పౌరసేవలు అందవు. అయితే పన్నులకీ, సేవలకీ మధ్య అనుసంధానం వుండాలి. సేవలని మృగ్యం చేసి పన్నుల్ని పెంచుకోవడం హాస్యాస్పదం. అలాగే అవినీతి కోసం ఏ పౌరుడు పన్నులు చెల్లించడు, చెల్లించకూడదు.

ఇప్పుడు ఆస్థి పన్ను విధింపు, వసూళ్లు సక్రమంగా లేవు అధికారం, పలుకు బడి కలవాళ్లు, లంచాలు చెల్లించే వాళ్లు పన్నుల నుండి తప్పించు కుంటున్నారు. పన్ను ఎగవేతలు యధావిధిగా సాగుతున్నాయి. ముందుగా ఈ పరిస్థితిని చక్కదిద్దాలి. మున్సిపాలిటీలలో అవినీతికి అడ్డుకట్ట వెయ్యాలి. మెరుగైన సేవలు అందించడానికి వ్యవస్థాగత చర్యలు తీసుకోవాలి. లోక్‌సత్తా పార్టీ దీనిని కేవలం ఆస్థి పన్ను వ్యతిరేక ఉద్యమంగా నిర్వహించడం లేదు. మెరుగైన పౌరసేవలు అందించే వ్యవస్థలకోసం, అవినీతిని నిరోధించే చర్యల కోసం, పట్టణాలను నివాస యోగ్యం చేసుకునే ఉద్యమంగా నిర్వహిస్తున్నది. అందుచేత ఈ ఉద్యమంలో అన్ని పౌరసంస్థలు పాలుపంచుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నది.

నగరాలు, పట్టణాలు నాగరికతకు చిహ్నాలుగా వుండాలి. ఉన్నతస్థాయి జీవనానికి, ఉత్తమ ప్రమాణాల సేవలకు పట్టుకొమ్మలుగా వుండాలి. కాని మన రాజకీయం నగర జీవనాన్ని నరకప్రాయం చేసింది. మున్సిపాలిటీలను మురికికూపాలను చేసింది. ప్రజాస్వామ్యంలో ప్రభువులుగా చలామణి కావల్సిన ప్రజల్ని ప్రతి చిన్న పనికి ఆఫీసుల చుట్టూ తిరిగి బతిమాలి లేదా చేయి తడిపి తెచ్చుకునే యాచకుల్ని చేసింది. మన ఓటుతో అధికారంలోకి వచ్చేవాళ్లు ఎవరైనా వారు సేవకులుగా వుండాలి.



# లోక్‌సత్తా పార్టీ డిమాండ్ల పత్రం

1. ఆస్థి పన్ను పెంపును వాయిదా వెయ్యాలి. ఆస్థిపన్ను వసూళ్లలో అవినీతి, అక్రమాలు, అసమానతలు తొలగించాలి.
2. వార్డు కమిటీల చట్టాన్ని సవరించండి. విధులు - నిధులు - అధికారాలు దఖలు పర్చండి. రాష్ట్రప్రభుత్వం రూ 1000/- తలసరి గ్రాంటు ప్రకటించాలి.
3. బీహారు తరహా పౌరసేవల చట్టాన్ని తీసుకురావాలి. మున్సిపల్ సేవలను హక్కుగా పొందే ఏర్పాటు చెయ్యాలి.
4. మున్సిపల్ సమాచారాన్ని పుస్తకంగా ప్రకటించాలి.
   సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(బి)ని అమలు పరచాలి.
5. మున్సిపల్ కొనుగోళ్లు - కాంట్రాక్టులను జవాబుదారీ చెయ్యాలి.
   సోషల్ ఆడిట్ తర్వాతే తుది చెల్లింపులకు ఏర్పాటు చెయ్యాలి.
6. ప్రజాప్రతినిధులు, అధికారుల అవినీతికి అడ్డుకట్ట వెయ్యాలి. జిల్లాకి ఒక స్థానిక ప్రభుత్వాల అంబుడ్స్‌మన్ ఏర్పాటు చెయ్యాలి.
7. పాఠశాలలు తదితర సంస్థల నిర్వహణలో సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలి.
8. పేదల వాడలలో పౌరసేవల కల్పనకు ప్రత్యేక పథకాన్ని ప్రకటించాలి.
9. నగరాలను, పట్టణాలను నివాసయోగ్యం చెయ్యడానికి నిర్దిష్ట లక్ష్యాలతో కూడిన ప్రణాళికను ప్రకటించాలి.

మనం కట్టే పన్నులకు తగ్గ సేవలు మనకు అంది తీరాలి. అవినీతి లేని పాలనను ప్రజలు పొంది తీరాలి.

- తాగడానికి పనికొచ్చే మంచినీరు అందించడం మున్సిపాలిటీ విధి. కాని ఎక్కడా శుద్ధి చేసిన మంచినీటికి గ్యారంటీ లేదు. పేదలు, సామాన్యులు ఈ నీళ్లే తాగి రోగాలు తెచ్చుకుంటున్నారు. ఒక పక్క మంచినీటికి పన్ను కడుతూనే మరో పక్క చాలామంది నెలకు రూ॥ 1000/- డబ్బా మంచినీళ్లకు ఖర్చుపెడుతున్నారు.
- మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించడం మున్సిపాలిటీ విధి. మురికికాల్వల నిర్వహణలో, చెత్తా చెదారం తొలగింపులో అలసత్వానికి పట్టణాలన్నీ అనారోగ్యం పాలౌతున్నాయి. దోమల వీరవిహారం ఈ పరిస్థితికి అద్దం పడుతోంది. పేదలు, సామాన్యులు ఈ దోమలతో సహజీవనం చేస్తూ రోగాల పాలవుతున్నారు. మరొక పక్క మధ్యతరగతి ఈ దోమల పీడ వదిలించుకోడానికి ప్రతినెలా రూ॥ 100 నుండి 150 రూపాయలు వరకు కాయిల్స్‌మీద, మ్యాట్స్‌మీద జేబులోంచి ఖర్చు చేస్తున్నారు.
- రోడ్లు, వీధి దీపాల నిర్వహణ మున్సిపాలిటీ బాధ్యత కాని ప్రతి పట్టణంలో అనేక ప్రాంతాలు చీకట్లోనే వుంటున్నాయి. గోతులు, గుంటల రోడ్లతోనే వుంటున్నాయి. కొత్త కాలనీలలో పరిస్థితులు దుర్భరంగా వున్నాయి. ఈ చీకటిలో దొంగలు ఘరానాగా సంచరిస్తున్నారు. యజమానులు దొంగల్లా ఇళ్లు చేరుతున్నారు.
- ఇవి కాకుండా ఇంకా మున్సిపల్ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, వగైరాలు... సమస్యలతో సతమతమౌతున్నాయి. మెరుగైన సేవల కోసం ప్రజలు జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. వీటికి తోడు ట్రాఫిక్ సమస్యలు, కాలుష్య సమస్యలు వుండనే వున్నాయి.

ఇలా మున్సిపాలిటీలలో ఒకపక్క పన్నులు కడుతూనే మరోపక్క ప్రజలు అవే సేవల కోసం జేబులు ఖాళీ చేసకుంటున్నారు. పన్నుకి తగ్గ సేవలు లభించకపోవడం ప్రజలకు శాపంగా మారింది. పైగా ప్రజల సొమ్ము అవినీతి పరం అవుతున్నది. ఈ దుస్థితిని మార్చాలి ప్రజలు సంఘటితం కాకపోతే పన్నుల మోతే గాని పౌరసేవలని పట్టించుకునే వారుండరు.

అందుచేత ఆస్థిపన్ను పెంపుదలను ప్రతిఘటించే ఉద్యమం కేవలం పన్నుల వ్యతిరేక ఉద్యమం కాదు. అది హక్కుగా సేవలు పొందే ఉద్యమం. వార్డు కమిటీల ద్వారా ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం సాధించే ఉద్యమం. ప్రజా ప్రతినిధులు, అధికారుల అవినీతికి అడ్డుకట్ట వేసే ఉద్యమం. ఈ ఉద్యమంలో పట్టణంలోని పౌరసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అందరూ పాలుపంచుకోవాలి. ప్రభుత్వం దిగివచ్చే వరకూ ఉద్యమించాలి. ■

# మునిసిపాలిటీల్లో ఆస్తిపన్ను విధించే పద్ధతి

పన్ను విధించడానికి ప్రభుత్వం 1990 లో వెలువరించిన మధింపు సూచనా పత్రం-ఎ నిబంధనల ప్రకారం (అ) ప్రాంతం (ఆ) ఇంటి నిర్మాణం (ఇ) నిర్మాణ వైశాల్యం (ఈ) ఇంటి వయసు (ఉ) వాడుతున్న విధానం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆస్తిపన్ను మధింపు చేస్తారు. పై విషయాలను పరిగణనలోకి తీసుకుని ఒక నోటిఫికేషన్ ద్వారా "వార్షిక అద్దె విలువ" ను ప్రకటిస్తారు. అంతే కాకుండా మునిసిపాలిటీ పరిధిని ఈ క్రిందివిధంగా వర్గీకరించి, పన్ను విధించడానికి పరిగణనలోకి తీసుకుంటారు.

ఎ. నీటి సరఫరా, వీధి దీపాలు, రోడ్లు, మురికి కాల్వలు తదితర పౌర సౌకర్యాలు కలిగి ఉండే ప్రాంతం

బి. మార్కెట్లు, షాపింగ్‌సెంటర్లు ఉండే ప్రాంతం

సి. విద్యాసంస్థలు కొలువైన ప్రాంతం

డి. బ్యాంకులు, పోస్టల్ సేవల లభ్యత, ఇతర ప్రజా కార్యాలయాల అందుబాటు

ఇ. వైద్యశాలల అందుబాటు ఎఫ్.ఫ్యాక్టరీలు, పరిశ్రమలు ఉండే ప్రాంతం జి. ఇతర సౌకర్యాలు

**ఇంటి నిర్మాణాలను కూడా ఈ క్రింది విధంగా వర్గీకరిస్తారు.**

1. ఆర్‌సిసి పైకప్పుతో విలాసవంతంగా నిర్మించినవి.
2. ఆర్‌సిసి పైకప్పుతో సాధారణంగా నిర్మించినవి.
3. మద్రాసు సున్నంతో పైకప్పు నిర్మించిన ఇళ్లు
4. మంగుళూరు పెంకులతో పైకప్పు నిర్మించిన ఇళ్లు
5. పెంకుటిళ్లు 6. గుడిసెలు

**ఇళ్ళను ఉపయోగించుకునే విధానం బట్టి కూడా వర్గీకరణ చేస్తారు.**

1. నివాస గృహాలు 2. షాపులు, వాణిజ్య సముదాయాలు
3. ప్రజోపయోగం ఉపయోగించే ప్రాంతాలు (ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయ సముదాయాలు, బ్యాంకులు, ఆసుపత్రులు, నర్సింగ్ హోంలు, విద్యాసంస్థలు ఉండే ప్రాంతం)
4. వ్యాపార ప్రాంతాలు ( హోటళ్ళు, లాడ్జీలు, రెస్టారెంట్లు, గోడౌన్లు ఇతర వ్యాపార సముదాయాలు),
5. పారిశ్రామిక సముదాయాలు
6. ఫ్యాక్టరీలు, మిల్లులు, వర్క్‌షాపులు ఉండే ప్రాంతం
7. సినిమా హాళ్లు ఉండే ప్రాంతం

పై విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని వివిధ ప్రాంతాలకు, వివిధ గృహాలకు, వివిధ రకాల ఉపయోగాలకు విడివిడిగా "వార్షిక అద్దె విలువ" ను ప్రకటిస్తారు. దాన్ని బట్టి ఆస్తిపన్ను మధింపు చేస్తారు.

ఈ "వార్షిక అద్దె విలువ" లో 2/3 వంతు భాగాన్ని భవన విలువగాను, 1/4 భాగాన్ని స్థల విలువగాను ప్రకటిస్తారు.

25 సంవత్సరాలు అంతకంటే తక్కువ వయస్సు కలిగిన భవనాలపై 10శాతం తగ్గింపుతో వార్షిక అద్దె విలువ లెక్కిస్తారు.

25 సంవత్సరాల పైబడిన వయసు కలిగిన భవనాలపై 20 శాతం తగ్గింపుతో వార్షిక అద్దె విలువ లెక్కిస్తారు.

యజమానుడే నివసిస్తున్న భవనం వయసుతో పనిలేకుండా అన్ని కలిపి 40, శాతం తగ్గింపుతో వార్షిక అద్దె విలువ లెక్కిస్తారు. యజమాని నివసించే భవనాలకు 25% ఇతర అవసరాలకు ఉపయోగించే భవనాలకు 33% మించకుండా ఆస్తిపన్ను విధించాలని మునిసిపాలిటీల కౌన్సిళ్లు తీర్మానించాయి.

కొన్ని ఉదాహరణలు చూద్దాం.

## (1) 25 సంవత్సరాల లోపు వయసు ఉన్న నివాసయోగ్య భవనంపై ఆస్తిపన్ను విధించే పద్ధతి

భవన నిర్మాణ వైశాల్యం 100 చ.మీ ఉందని అనుకుంటే...
నోటిఫికేషన్‌లో నిర్ణయించిన నెలసరి అద్దె విలువ ఒక చ.మీ. కు రూ.5
ఒక నెలకు అద్దె విలువ రూ. 500. వార్షిక అద్దె విలువ రూ. 6,000
స్థలానికి కేటాయించిన వార్షిక అద్దె విలువ (1/3) భాగం) రూ. 2,000
భవనానికి కేటాయించిన వార్షిక అద్దె విలువ (2/3) భాగం) రూ. 4,000
భవన వార్షిక అద్దె విలువలో (10%) తరుగుదల - రూ. 400
తరుగుదల తీసివేసిన తరువాత భవన వార్షిక అద్దె విలువ (రూ. 4000-400)= రూ. 3,600
ఖచ్చితమైన భవన వార్షిక అద్దె విలువ (రూ. 3,600 + రూ. 2,000) = రూ. 5,600
దీనిపై విధించాల్సిన ఆస్తిపన్ను 25 శాతం. రూ. 5,600 ×25/100 = రూ.1,400
**యజమాని చెల్లించాల్సిన ఆస్తిపన్ను = రూ. 1,400**

**(2) 25 సంవత్సరాల పైబడిన వయసు ఉన్న నివాసయోగ్య భవనంపై ఆస్తిపన్ను విధించే పద్ధతి**

భవన నిర్మాణ వైశాల్యం 100 చ.మీ ఉందని అనుకుంటే...
నోటిఫికేషన్‌లో నిర్ణయించిన నెలసరి అద్దె విలువ ఒక చ.మీ. కు రూ.5
ఒక నెలకు అద్దె విలువ రూ. 500. వార్షిక అద్దె విలువ రూ. 6,000
స్థలానికి కేటాయించిన వార్షిక అద్దె విలువ (1/3) భాగం) రూ. 2,000
భవనానికి కేటాయించిన వార్షిక అద్దె విలువ (2/3) భాగం) రూ. 4,000
భవన వార్షిక అద్దె విలువలో (20%) తరుగుదల – రూ. 800
తరుగుదల తీసివేసిన తరువాత భవన వార్షిక అద్దె విలువ (రూ. 4000–800)= రూ. 3,200
ఖచ్చితమైన భవన వార్షిక అద్దె విలువ (రూ. 3,200 + రూ. 2,000) = రూ. 5,200
దీనిపై విధించాల్సిన ఆస్తిపన్ను 25 శాతం. రూ. 5,200 ×25/100 = రూ.1,300
**యజమాని చెల్లించాల్సిన ఆస్తిపన్ను = రూ. 1,300**

**(3) 25 సంవత్సరాల లోపు వయసు ఉండి ఇతర అవసరాల కోసం ఉపయోగిస్తున్న భవనంపై ఆస్తిపన్ను విధించే పద్ధతి**

భవన నిర్మాణ వైశాల్యం 100 చ.మీ ఉందని అనుకుంటే...
నోటిఫికేషన్‌లో నిర్ణయించిన నెలసరి అద్దె విలువ ఒక చ.మీ. కు రూ.6
ఒక నెలకు అద్దె విలువ రూ. 600. వార్షిక అద్దె విలువ రూ. 7,200
స్థలానికి కేటాయించిన వార్షిక అద్దె విలువ (1/3) భాగం) రూ. 2,400
భవనానికి కేటాయించిన వార్షిక అద్దె విలువ (2/3) భాగం) రూ. 4,800
భవన వార్షిక అద్దె విలువలో (10%) తరుగుదల – రూ. 480
తరుగుదల తీసివేసిన తరువాత భవన వార్షిక అద్దె విలువ (రూ. 4800–480)= రూ. 4,320
ఖచ్చితమైన భవన వార్షిక అద్దె విలువ (రూ. 4,320 + రూ. 2,400) = రూ. 6,720
దీనిపై విధించాల్సిన ఆస్తిపన్ను 33 శాతం. రూ. 6,720 × 33/100 = రూ.2,217 (సవరిస్తే)
**యజమాని చెల్లించాల్సిన ఆస్తిపన్ను = రూ. 2,217**

**(4) 25 సంవత్సరాల పైబడిన వయసు ఉండి ఇతర అవసరాల కోసం ఉపయోగిస్తున్న భవనంపై ఆస్తిపన్ను విధించే పద్ధతి**

భవన నిర్మాణ వైశాల్యం 100 చ.మీ ఉందని అనుకుంటే...
నోటిఫికేషన్‌లో నిర్ణయించిన నెలసరి అద్దె విలువ ఒక చ.మీ. కు రూ.6
ఒక నెలకు అద్దె విలువ రూ. 600. వార్షిక అద్దె విలువ రూ. 7,200
స్థలానికి కేటాయించిన వార్షిక అద్దె విలువ (1/3) భాగం) రూ. 2,400
భవనానికి కేటాయించిన వార్షిక అద్దె విలువ (2/3) భాగం) రూ. 4,800
భవన వార్షిక అద్దె విలువలో (20%) తరుగుదల – రూ. 960
తరుగుదల తీసివేసిన తరువాత భవన వార్షిక అద్దె విలువ (రూ. 4800–960) = రూ. 3,840
ఖచ్చితమైన భవన వార్షిక అద్దె విలువ (రూ. 3,840 + రూ. 2,400) = రూ. 6,240
దీనిపై విధించాల్సిన ఆస్తిపన్ను 33 శాతం. రూ. 6,240 × 33/100 = రూ.2,059 (సవరిస్తే)
**యజమాని చెల్లించాల్సిన ఆస్తిపన్ను = రూ. 2,059**

నమూనా కరపత్రం

# సేవల కోసమే పన్నులు - అవినీతి మేత కోసం కాదు
# మున్సిపల్ పన్నుల పెంపును ప్రతిఘటించండి

## ప్రజలకు, పౌరసంస్థలకు లోక్‌సత్తా పార్టీ విజ్ఞప్తి

**మిత్రులారా!**

మున్సిపాలిటీలను అవినీతి కూపాలుగా మార్చి, పౌరసేవల్ని మృగ్యంచేసి పన్నులు పెంచడం పూర్తిగా అనుచితం. అందుచేత మున్సిపల్ పన్నుల పెంపుదలను తక్షణం నిలుపుదల చెయ్యాలని లోక్‌సత్తా పార్టీ డిమాండ్ చేస్తున్నది. ప్రజలు పన్నులు కట్టేది మంచి ప్రమాణాల పౌరసేవలు పొందడానికే గాని అవినీతి మేత కోసం కాదని స్పష్టం చేస్తున్నది. తక్షణం ఈ కింది చర్యలను చేపట్టాలని కోరుతున్నది.

■ **ఆస్థి పన్ను అందరి నుండీ రాబట్టాలి**

(ఏ) పట్టణాలలో పదవులు, పలుకుబడిగల వ్యక్తులలో చాల మందికి ఆస్థి పన్ను తక్కువగా వుంటున్నది.

(బి) మున్సిపల్ సిబ్బంది చేయి తడిపిన వారికి ఆస్థి పన్ను తక్కువగా వుంటున్నది.

(సి) కొత్త కట్టడాలు, అక్రమ కట్టడాలు, లెక్కలోకి రాని కట్టడాల నుండి పన్ను వసూళ్లకి బదులు మామూళ్లు దండు కుంటున్నారు.

(డి) ఆస్థి పన్ను కాకుండా మిగిలిన పన్నులు చాలా లోపభూయిష్టంగా వుంటున్నాయి.

- ☞ ముందుగా వార్డుల వారీగా, డోరు నెంబర్ల వారీగా ఎంత పన్ను వసూలు చేస్తున్నదీ వివరాలు ప్రకటించండి.
- ☞ మొత్తం ఇళ్లను ఒక స్వతంత్ర సంస్థ చేత సర్వే చేయించి ప్రస్తుత పన్నులో వ్యత్యాసాలని తొలగించండి.
- ☞ పన్ను బకాయిల వివరాలను ప్రకటించి వసూళ్లకు చర్యలు తీసుకోవాలి.
- ☞ జోన్ల విభజననీ ఇతర మున్సిపల్ పన్నుల వివరాలు ప్రకటించి హేతుబద్ధం చెయ్యాలి. పన్నులు పెంచడం కాకుండా వసూళ్ల పరిధిని పెంచండి, అక్రమాలను సరిదిద్దండి. బకాయిలను వసూలు చెయ్యండి.

■ **వార్డు కమిటీల చట్టాన్ని సవరించాలి-ప్రభుత్వం రూ॥1000 తలసరి గ్రాంటు ప్రకటించాలి.**

వార్డు కమిటీల చట్టం వచ్చి మూడేళ్ళయినా అమలుకు రాలేదు. నిధులు, అధికారాలు ప్రజల భాగస్వామ్యం లేనిదిగా చేశారు. వీధుల పరిశుభ్రత, రోడ్‌రిపేర్లు, లైటింగ్, చెత్త తొలగింపు, డ్రైయినేజి ఇతర మున్సిపల్ సంస్థల మీద పూర్తి అధికారాలని బదాలయించాలి.

- ☞ ఏ వార్డులో వసూలు అయ్యే ఆస్థి పన్ను ఆ వార్డులోనే పౌరసేవలకు కేటాయించాలి.
- ☞ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు తలసరి గ్రాంటుగా రూ॥1000 ప్రకటించాలి. ఇందులో ఒక వాటాను వార్డుల అభివృద్ధి స్థాయినిబట్టి వార్డు కమిటీలకు కేటాయించాలి.

■ **బీహారు తరహా పౌరసేవల చట్టాన్ని తీసుకురావాలి.**

మున్సిపల్ సేవలలో దాదాపు అన్నింటికీ సిటిజన్స్ ఛార్టర్లను ప్రకటించి, అమలుకు యంత్రాంగాన్ని ఏర్పాటు చెయ్యాలి. పౌరులు హక్కుగా సేవలు పొందటానికి బీహారు తరహా పౌరసేవల చట్టాన్ని తీసుకురావాలి.

■ **మున్సిపల్ సమాచారాన్ని పుస్తకంగా ప్రచురించాలి. సమాచార హక్కు చట్టం 4(బి)ని అమలు చెయ్యాలి**

■ **మున్సిపల్ కొనుగోళ్లు - కాంట్రాక్టులు**

మున్సిపల్ కొనుగోళ్లలో, కాంట్రాక్టులలో అవినీతి సాగిపోతున్నది. ప్రమాణాలను పరీక్షించి లోపాలు జరిగితే ఆ సొమ్ము కాంట్రాక్టర్ల నుండి సంబంధిత అధికారుల నుండి రాబట్టే విధంగా కాంట్రాక్టు వ్యవస్థని మార్చాలి. అన్ని పనులకు సోషల్ ఆడిట్‌ను తప్పనిసరి చెయ్యాలి.

■ **ప్రజాప్రతినిధులు, అధికారుల అవినీతి నిరోధానికి జిల్లాకొక అంబుడ్స్‌మన్ ఏర్పాటు చెయ్యాలి.**

■ **ఇతర సేవలు**

- ☞ మంచినీరు, విద్య, వైద్య సేవల ప్రమాణాలు పెంచడానికి, పేదల వాడలలో పౌరసేవల పెంపుదలకి, ప్రభుత్వ పథకాలలో ప్రజల భాగస్వామ్యానికి చర్యలు తీసుకోవాలి. కాలుష్యం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మొత్తం పట్టణాన్ని నివాసయోగ్యం చెయ్యడానికి స్థూల, సూక్ష్మ ప్రణాళికలను ప్రకటించి అమలు చెయ్యాలి.

**మున్సిపల్ పన్నుల పెంపును ప్రభుత్వం వెంటనే నిలుపుదల చెయ్యాలి. పైన సూచించిన అంశాలపై తక్షణ చర్యలు ప్రకటించాలి. అలా కాకపోతే పెంచిన పన్నుల్ని చెల్లించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.** ■

# ఆస్తిపన్ను పెంపునకు వ్యతిరేకంగా ఐక్యఉద్యమానికి లోక్‌సత్తా సన్నాహాలు

"మునిసిపాలిటీలలో ప్రజాప్రతినిధుల పాలన లేకుండా చేసి ప్రత్యేకాధికారుల జమానా సాగిస్తూ ఆస్తిపన్నును అసంబద్ధంగా పెంచుతున్నారని సమావేశం అభిప్రాయపడింది. ఇప్పటివరకూ రూ.3,000 ఆస్తిపన్ను చెల్లించిన ఓ అపార్ట్‌మెంట్‌కు ఇప్పుడు రూ.80,000 చెల్లించాలని తాఖీదునిచ్చారని, ఆస్తిపన్ను చెల్లించేందుకు ఆస్తుల్ని తాకట్టు పెట్టాల్సిన దుస్థితి వస్తోందని హైదరాబాద్‌కు చెందిన నేతలు సమావేశం దృష్టికి తెచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన పార్టీ మునిసిపాలిటీల ఇంఛార్జిల సమావేశం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని వివిధ మునిసిపాలిటీల ఇంఛార్జిలు తమ ప్రాంతంలోని అధికారిక దోపిడీని ఏకరువు పెట్టారు. సిటిజన్ ఛార్టర్లను అన్ని సేవలకూ వర్తింపచేసి పౌరులకు వ్యక్తిగతంగా, సమిష్టిగా అందించే సేవల్ని మెరుగుపరిచి, ఆస్తిపన్నును హేతుబద్ధంగా నిర్ణయించి క్రమబద్ధీకరించే వరకూ ఆస్తిపన్నును వసూలు చేయవద్దని సమావేశం డిమాండ్ చేసింది. పెంచిన ఆస్తిపన్నును ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే... ప్రజలతోపాటు వర్తక వాణిజ్య సంఘాలు, పన్ను చెల్లింపుదారుల, వినియోగదారుల సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాలు, ఇతర ప్రజాసంఘాల భాగస్వామ్యంతో పౌర వేదికల ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాన్ని చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.

**అడ్డగోలు పెంపునే కొనసాగిస్తే 'నో ట్యాక్స్' ఉద్యమం చేపడతాం**

ప్రజలు చెల్లించే పన్నులకు తగ్గట్టు రక్షిత మంచినీరు, మెరుగైన పారిశుద్ధ్యం, పాఠశాలు, ఆరోగ్య కేంద్రాలు,రోడ్లు, వీథిదీపాల నిర్వహణ తదితర సేవలను అందించకుండా, ఆస్తిపన్ను పెంపును హేతుబద్ధం చేయకుండా నియంతృత్వ పోకడలతో ప్రభుత్వం వసూళ్లకు దిగితే 'పన్ను చెల్లింపు నిరాకరణ' ఉద్యమాన్ని చేపడతామని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల ఉపసంఘం కన్వీనర్ కటారి శ్రీనివాసరావు తెలిపారు. "పన్నులకు తగ్గ సేవలు లేవు కాబట్టి పన్నులు చెల్లింపు కూడా ఉండదు" అని కటారి స్పష్టంచేశారు. ఉద్యమ సన్నద్ధత కోసం నవంబర్ మొదటివారం నుంచి వివిధ మునిసిపల్ పట్టణాలు, నగరాలలో పార్టీ రాష్ట్రనేతల బృందం పర్యటించనున్నట్లు శ్రీ ఓంకార్ తెలియజేశారు.

# ప్రజా సమస్యలపై లోక్‌సత్తా పల్లెబాట

కరువు రైతులకు ప్రభుత్వ సాయం, ఖరీఫ్ ధాన్యానికి న్యాయమైన ధర, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై రైతులను చైతన్యపరిచేందుకు 100 గ్రామీణ మండలాలలో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని లోక్‌సత్తా పార్టీ నిర్ణయించింది. రాష్ట్రంలోని 100 మున్సిపల్ పట్టణాలలో సంస్థాగత నిర్మాణానికి పార్టీ చేపట్టిన కార్యక్రమానికి అనుసంధానం చేస్తూ వాటితో కలిసిఉండే 100 గ్రామీణ మండలాలను ఈ కార్యాచరణకు ఎంపిక చేశారు. శనివారం ఇక్కడ పార్టీ ప్రధాన కార్యాలయంలో సమావేశమైన లోక్‌సత్తా పార్టీ గ్రామీణ కార్యకలాపాల ఉపసంఘం ఈ మేరకు కార్యాచరణను రూపొందించింది.

సమావేశం వివరాలను గ్రామీణ కార్యకలాపాల ఉపసంఘం సమన్వయకర్త, లోక్‌సత్తా పార్టీ ఉపాధ్యక్షుడు వై.డి. రామారావు తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో పలు పేదరిక నిర్మూలన పథకాలలోని అవినీతి మీద, అలసత్వం మీద ప్రజల్ని సమీకరించాలని, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వారిని సంఘటితం చేయటానికి తగిన కార్యక్రమాలను చేపట్టాలని ప్రత్యేకించి మద్యం మహమ్మారిపై మహిళల్ని సమీకరించటానికి కృషి చేయాలని నిర్ణయించారు.

డిసెంబర్‌లోగా ఈ గ్రామీణ మండలాల్లో పార్టీ అనుబంధ విభాగాలైన మహిళాసత్తా, యువసత్తా, సర్వజన సత్తా శాఖలను ఏర్పాటు చేయటంతోపాటు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని కూడా పూర్తిచేయాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. ఇందుకోసం నవంబర్ మొదటివారం నుంచి జిల్లాల పర్యటన చేపట్టనున్నట్టు రామారావు వివరించారు.

సమావేశంలో ఉపసంఘం సభ్యులు ఎస్. మనోరమ, ఈద చెన్నయ్య, కె. గీతామూర్తి, కె. ఆంజనేయులు పాల్గొన్నారు.

# చెరకు రైతుల కోసం ఉద్యమం : జేపీ

**కాకినాడ:** ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేసేందుకు లోక్‌సత్తా కార్యాచరణను సిద్ధం చేసిందని ఆ పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ్ వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో రెండు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశాలు ముగిశాయి. చెరకు రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని త్వరలో కృష్ణా జిల్లా చల్లపల్లి, విజయనగరం జిల్లా భీమసింగి నుంచి తొలుత ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు ప్రకటించారు. రైతుల మద్దతుతో బెల్లం వంటలను ఏర్పాటుచేస్తామన్నారు. చెరకు టన్నుకు ఎస్ఏపీ (రాష్ట్ర సలహా ధర) రూ. 2,500 లు ప్రకటించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని తీవ్రం చేస్తామని, ఇందుకోసం అరెస్టు కావడానికైనా సిద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ న్యాయపోరాటంలో ఎంతమంది రైతులను అరెస్టుచేసి జైళ్లలో పెడతారో చూస్తామని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. పట్టణాల్లో ఆస్తిపన్నులను దారుణంగా పెంచుతున్నారని దీనికి పద్ధతి లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నందున ఇకపై పన్నులు చెల్లించకుండా నిరసన తెలపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పంచాయతీల్లో పౌర వేదికలు ఏర్పాటుకు లోక్‌సత్తా కృషి చేస్తుందన్నారు. పాఠశాల విద్య బలోపేతానికి ఒక విద్యాపథకానికి రూపకల్పన చేయాలన్న యోచనలో ఉ న్నామని పేర్కొన్నారు. 2జీ స్పెక్ట్రం కుంభకోణంలో నిందితులపై సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం అభియోగాలు నమోదుచేయడం హర్షణీయమన్నారు. రాజకీయపార్టీలు ప్రయివేటు ఆస్తులుగా మారాయని, అవి ప్రజల ఆస్తులుగా మారినప్పుడే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయాలు ఉపకులపతులు ఎంపికలో ప్రభుత్వం ప్రమాణాలు పాటించడంలేదని... కులం, ప్రాంతీయతత్వానికి ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు.

**ప్రజా సమస్యలు ప్రతిస్పందనలు**

# ఎస్ఐ పోస్టులకు వయోపరిమితి పెంచాలి

2008లో నోటిఫై చేసిన సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోస్టుల భర్తీకి రాతపరీక్ష ఆగస్టు 2011లో నిర్వహించినందున తాజాగా ప్రతిపాదించిన 2200 ఖాళీల భర్తీలో నిరుద్యోగ యువతకు వయోపరిమితిని పొడిగించాలని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ముఖ్యమంత్రి ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిని కోరారు. ఈ మేరకు సీఎంకు జేపీ రాసిన లేఖను పార్టీ మీడియాకు విడుదల చేసింది.

"వయోపరిమితిని మితిమీరి సడలించటం వల్ల పోస్టుల భర్తీలో నాణ్యత తగ్గుతుందన్న హోంమంత్రిత్వ శాఖ వాదనతో పూర్తిగా ఏకీభవిస్తానని దాంతోపాటు ఎంపికైన అభ్యర్థులకు తగినంత సర్వీసు వ్యవధి లేకపోవటం వల్ల వారికి ఉద్యోగంలో లభించే ప్రోత్సాహకాలు కూడా పోతాయని జేపీ సభలో పేర్కొన్నారు. అయితే రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఎస్.ఐ రాతపరీక్షకు మూడేళ్ల జాప్యం జరగటం, ఆ వ్యవధిలో ఎటువంటి రిక్రూట్‌మెంట్లు లేకపోవటం వల్ల తాము నష్టపోయామన్న భావన 2008 అభ్యర్థులలో నెలకొని ఉంది. నిరుద్యోగ తీవ్రతను పరిగణలోకి తీసుకుని ఈసారికి ఓ.సీలకు వయోపరిమితిని 28 ఏళ్ల వరకు పొడిగించాలని వారు కోరుతున్నారు. తగుమేర వయోపరిమితిని పొడిగించి ఆ యువతకు ఉద్యోగావకాశాల పట్ల భరోసా కల్పించే అంశాన్ని పరిశీలించండి" అని జేపీ తన లేఖలో పేర్కొన్నారు.

ఇక మీదట అన్ని ఉద్యోగాలను, ముఖ్యంగా కీలక విభాగాలలోని ఉద్యోగాలను, అందుబాటులో ఉన్న లేక అంచనావేసిన ఖాళీల ప్రాతిపదికన ఏటా ఖచ్చితంగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని జయప్రకాష్ నారాయణ్ సీఎంను కోరారు.

**ముఖ్యమంత్రికి జేపీ లేఖ**



## 2010-11 రాష్ట్ర బడ్జెట్‌పై...

# "ఆపరేషన్ సక్సెస్...పేషెంట్ డెడ్"

**డా॥ జయప్రకాష్ నారాయణ్**
**శాసనసభ ప్రసంగాలు**

**డా॥ జయప్రకాష్ నారాయణ :** అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ ప్రకారం రూ॥1,13,675 కోట్లు సంవత్సర వ్యయమైతే, ప్రతిరోజు రూ॥312 కోట్లు ఖర్చు కాబోతున్నది. ప్రతిగంటా రూ॥13 కోట్లు ఖర్చు కాబోతున్నది. ప్రతి నిమిషం రూ॥22 లక్షలు ఖర్చు కాబోతున్నది. ప్రతి సెకండు రాత్రి, పగలు, ఆదివారం, శనివారం, పండుగ రోజు, శెలవు రోజు ప్రతి సెకండూ రూ॥38,000 ఖర్చు కాబోతున్నది. మరి ఈ బడ్జెట్ వెనకాలున్న ఫిలాసఫీ ఏమిటి? లోతుగా ఆలోచిస్తే, చరిత్రలో ప్రతి ప్రభుత్వం కూడా 200 ఏళ్ల క్రితం దాకా కేవలం దేశ రక్షణ కోసం, రెండు దేశంలో శాంతిభద్రతలు కాపాడటం కోసం, అరాచకత్వం లేకుండా ఆపడం కోసం ఖర్చుపెట్టాయి. ఆ తరువాత కాలక్రమేణా మౌలిక సదుపాయాల కోసం, సహజవనరుల అభివృద్ధి కావచ్చు, రోడ్లు కావచ్చు, మౌలిక సదుపాయాలు కావచ్చు. కానీ అధ్యక్షా, గత శతాబ్దంలో ప్రత్యేకంగా ప్రభుత్వాల తీరులో ఒక మౌలికమైన మార్పు వచ్చింది. అదేమంటే, ఒక బిడ్డ భవిష్యత్తు ఏ తల్లి గర్భాన పుట్టింది అన్నది నిర్ణయం చేయకూడదు. ప్రతిబిడ్డకి సమాజంలో ఎదిగే అవకాశాలు ఇవ్వడం ప్రభుత్వం ప్రధాన కర్తవ్యం అన్న ఒక మౌలికమైన నైతిక లక్ష్యం ప్రభుత్వాలను ప్రేరేపించింది. ఈవేళ ఈ బడ్జెట్‌ను పరిశీలించినప్పుడు, అధ్యక్షా, ప్రధానంగా దీన్ని ఆలంబనగా చేసుకుని నేను విశ్లేషిస్తున్నాను మీరిచ్చిన కొద్దిపాటి సమయంలో. ఒక సామెత వుంది అధ్యక్షా, Operation successful; but patient dead అని చెప్పి, డాక్టర్ గారు చాలా విజయవంతంగా ఆపరేషన్ చేసారు. అద్భుతంగా డబ్బు ఖర్చుపెట్టారు, గొప్ప సాంకేతిక విజ్ఞానమున్నది, ఎంతో నైపుణ్యమున్నది. కానీ చివరికి పేషెంట్ జీవితం పోయింది. ఈవేళ అద్భుతంగా మనం వేల కోట్లు, పదుల వేల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాం. పేదరికం పోవడం కోసం కనీసం 39 సంవత్సరాలుగా మాట్లాడుతున్నాం. కానీ పేదలను ఓటు బ్యాంకులుగా మార్చి పేదరికం కొనసాగేందుకు బాటలు వేస్తున్నాం. దానికి ఇటీవల 20,25 ఏళ్లుగా వచ్చిన బడ్జెట్‌లతో పాటు ఈ బడ్జెట్ కూడా ఆ పరంపరనే కొనసాగిస్తున్నది.

ముందుగా ద్రవ్య నిర్వహణ, ఆర్థిక నిర్వహణ గురించి ఖచ్చితంగా ముఖ్యమంత్రి గారిని ప్రశంసించాలి. ఈ ప్రతికూల పరిస్థితుల్లో కూడా ద్రవ్యలోటుని, అంటే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కంటే ఖర్చు చేసేది ఎంత ఎక్కువ అంటే... అప్పులు ఎంత ఎక్కువ అవుతున్నాయంటే మొత్తం రాష్ట్రం ఆదాయంలో మూడు శాతానికి కుదించగలిగారు. అలాగే రెవెన్యూ పర్సస్ చూపించగలుగుతున్నారు 3,548కోట్ల రూపాయలు. నడుస్తున్న సంవత్సరంలో కూడా ప్రతిపాదించిన దాని కంటే ఎక్కువగా రెవెన్యూ మిగులు వున్నట్లుగా అంచనాలు 2,900 కోట్లుగా చూపెట్టారు. అలాగే ప్రణాళికా వ్యయాన్ని పెంచుతున్నారు. ఇవన్నీ సంతోషం, కానీ దీని వెనకాలే పెట్టుబడులు తగ్గుతున్నాయి. గత సంవత్సరం కంటే వచ్చే సంవత్సరం రూ 2,000 కోట్లు పెట్టుబడులు తగ్గుతున్నాయి, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ తగ్గుతున్నది. ఇది చాలా ప్రమాదకరమైంది. ప్రభుత్వ వ్యయం రూ14 వేల కోట్లు పెరుగుతుండగా, పెట్టుబడులు మాత్రం రూ 2,000 కోట్లు తగ్గుతున్నాయనంటే ఇది చాలా ప్రమాదానికి సంకేతం.

మరొకటి, వచ్చే సంవత్సరం గుర్తించవలసింది 2011, ఏప్రిల్ నుంచి జి.ఎస్.టి. జాతీయ స్థాయిలో అమల్లోకి వచ్చే అవకాశం వుంది. జి.ఎస్.టి. అంటే సెంట్రల్ ఎక్సయిజ్ గాని, ఇతర పరోక్ష పన్నులు గాని జాతీయ స్థాయిలోని, మన రాష్ట్రంలో వున్న సేల్స్ టాక్సుగానీ, ఇతర పరోక్ష పన్నులు గానీ మొత్తం కలిపేసి ఒకేసారి ఒకేచోట నుంచి వసూలు చేయడం, తరువాత వ్యాట్‌లాగానే వివిధ స్థాయిల్లో వాల్యూ ఎడిషన్‌ని బట్టి వసూలు చేయడం. అప్పుడు అకస్మాత్తుగా రూ 31,000 కోట్లు వస్తున్న సేల్స్ ట్యాక్సు ఆదాయంలో నుంచి హెచ్చుతగ్గులు రావచ్చు. ప్రభుత్వాన్ని ఈ సంవత్సరం కాలంలో అందుకు జాగ్రత్తగా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం.

ఇక బడ్జెట్‌లోకి వెళితే, రూ॥28,000 కోట్లు కేవలం జాతీయ స్థాయి నుంచి మనకు వస్తున్న నిధులు. అది కూడా సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ కాకుండా, రూ॥23 వేల కోట్ల అప్పులు, రూ॥12 వేల కోట్లు తాగుడు నుంచి వచ్చే ఆదాయం. మనం ముద్దుగా పిలుచుకుంటున్న ఎక్సైజ్, ఈ మూడు కలిపితే రూ॥ 63 వేల కోట్లు అవుతున్నాయి. అంటే అవి మినహాయిస్తే మన బడ్జెట్


# ఈ పుస్తకం కావాలంటే..

**లోక్‌సత్తా పార్టీకి ఒకే ఒక్క శాసనసభ్యుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ శాసనసభ సమావేశాలే అంతంతమాత్రంగా జరుగుతూఉన్నాయి. అందులో ఒకే సభ్యుడు ఉన్న పార్టీకి ఇచ్చే సమయం బహుస్వల్పం తక్కువ సమయంలో కూడా అత్యంత ప్రతిభావంతమైన ప్రసంగాలను ఆయన చేశారు. సభని ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రజల్ని ఆలోచింపజేస్తున్నారు.**

**ఈ విలువైన ప్రసంగాలను అందరికీ అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో లోక్‌సత్తా పార్టీ ప్రచురించింది. అదొక అపురూపమైన పుస్తకం. ఒంగోలులో పుస్తకావిష్కరణ జరిగిన రోజునే 1000 కాపీలు హాట్‌కేక్‌ల లాగా అమ్ముడు అయ్యాయి.**

**కావలసినవారు ఈ క్రింది చిరునామాకు చెక్కులు, డ్రాఫ్టులు పంపండి. పోస్టేజి ఉచితం**

**పుస్తకం వెల : 100/-**

**లోక్‌సత్తా పార్టీ ఆఫీస్, లోక్‌సత్తా టైమ్స్,**
*ఇం.నం. 5-10-180/ఎ&ఎ1, బ్యాండ్ లేన్స్, హిల్‌ఫోర్ట్ రోడ్,*
*హైదరాబాద్ - 500 004, ఫోన్: 040-2323 1818*



రూ॥ 50 వేల కోట్లు మాత్రమే. చాలామందికి ఈ విషయం తెలియక మనమేదో లక్ష కోట్లు సంపాదిస్తున్నామని, ఖర్చు పెడుతున్నామని అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పేదరికం అంతానికి బడ్జెట్ ఏ రకంగా ఉపయోగపడుతుంది?

పేదరికం అంతం కావాలంటే మూడే మూడు మంత్రాలున్నాయి. ప్రతి బిడ్డకీ మంచి ప్రమాణాల విద్య, ప్రతి కుటుంబానికి నిరంతరం మంచి ఆరోగ్యం, ప్రతి యువకుడికీ, యువతికీ సంపద సృష్టిలో పాలుపంచుకునే నైపుణ్యం. విద్యకి ఈ బడ్జెట్‌లో కేటాయింపు కేవలం రూ॥ 12,074 కోట్లు. గతంకంటే పెంచామని చెప్పుకుంటున్నారు. కానీ, రాష్ట్ర స్థూల ఆదాయంలో ఇది 2.8 శాతం మాత్రమే. ప్రపంచంలో మీరు ఎక్కడ చూసినా సరే.. విద్యకి కనీసం 6 శాతం జాతీయ ఆదాయంలో ఖర్చుపెడుతుండగా, మన రాష్ట్రంలో ఈ వేళ కూడా ఖర్చుపెట్టేది 2.8 శాతం. ఆ విద్య కూడా పనికిరాని విద్య. నేనొక ప్రభుత్వ పాఠశాల్లో చదువుకున్నాను. ఇక్కడున్న యువశాసనసభ్యులు చాలామంది ప్రభుత్వ స్కూళ్లలో చదువుకుని వుండరు. కానీ, అనుభవం వున్నవారు చాలామంది చదువుకుని వుంటారు. ఈవేళ మనందరిలో ఏ ఒక్కళ్ల బిడ్డ కూడా ఒక ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే సాహసాన్ని చేయడం లేదు. ఆ సాహసం చేస్తే ఆ బిడ్డకి భవిష్యత్తు లేనట్టే లెక్కవుతున్నది. నిరుపేదలు కూడా, రిక్షా లాగే కార్మికులు కూడా ఆడపిల్ల, మగబిడ్డ వుంటే మగపిల్లాణ్ణి డబ్బులిచ్చి ప్రైవేటు స్కూల్లో – పైసల బళ్లో చదివించి, ఆడపిల్లని ఎలాగా ఆడపిల్లే కదా అని అక్కడ ప్రభుత్వ స్కూల్లో చదివిస్తున్నారు. ఇంతకంటే దారుణం లేదు. డబ్బులు కేటాయింపు గాని, వినియోగం గాని రెండూ కూడా దారుణంగా వున్నాయి. అందుకనే కేవలం అక్షర జ్ఞానం రీత్యా చూసినా కూడా దక్షిణాదిన వున్న మిగతా మూడు రాష్ట్రాల కంటే, తమిళనాడు, కర్నాటక, కేరళ కంటే తక్కువున్నాం. పశ్చిమాన వున్న మహారాష్ట్ర, ఎక్కడో పర్వత ప్రాంతాల్లో వున్న హిమాచల్‌ప్రదేశ్ కంటే కూడా తక్కువున్నాం, ఇది ఆంధ్రప్రదేశ్‌కు ఏ రకంగా కూడా గర్వకారణం కాదు. ఎన్నో సందర్భాల్లో విద్యలో వున్న లోపాలను గురించి నేను ప్రస్తావించాను. ఏడో తరగతిలో కూడా కనీసం చదివేటువంటి శక్తి, ప్రైవేటు స్కూళ్లకు వెళ్లే పిల్లలకు కూడా గ్రామ ప్రాంతాల్లో ముప్పై నుంచి నలభై శాతం మంది పిల్లలకు చదివే శక్తి కూడా లేదు. ఏడో తరగతిలో కూడా చిన్న లెక్క చేసే శక్తి లేదు.

ఇక అధ్యక్షా, ఆరోగ్యాన్ని గురించి రూ॥4,183 కోట్లు. అంటే రాష్ట్ర ఆదాయంలో మొత్తం ప్రభుత్వ ఆదాయం కాదు, రాష్ట్ర గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్టు (జిడిపి)లో ఇది కేవలం 0.9 శాతం మాత్రమే. ఒక్క శాతం కంటే తక్కువ. దాన్లో కూడా వెయ్యి కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ కోసం. కేవలం 1,80,000 మందికి గాను, రోజుకి 500 మందికి ఆపరేషన్ చేయడం కోసం వెయ్యి కోట్లు ఖర్చుపెడుతుంటే, మిగతా మొత్తం ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ అన్నీ కలిపి మీరు ఖర్చుబెడుతున్న డబ్బు జీతభత్యాలతో సహా 3,100 కోట్ల రూపాయలు. ఆరోగ్యశ్రీ గురించి అందరూ కూడా చాలా అద్భుతమని చెప్పుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారి మాటల్లో చాలాసార్లు నేను విన్నాను. కఠోరమైన వాస్తవాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, రోజుకి 70 వేల మంది రోగులు ఈ రాష్ట్రంలో డాక్టర్ల వసతి కోసం ఎదురు చూస్తున్నారు. వారిలో రోజుకి 25 వేల మంది రోగులు డాక్టర్ల దగ్గరకు వెళ్లే స్తోమత లేక, దగ్గర్లో ఆసుపత్రి సౌకర్యం లేక నిట్టూరుస్తూ, ఇంట్లో రోగంతో కూర్చుని మూలనపడి ఏడుస్తున్నారు. రోజుకి 20,000 మంది. అధ్యక్షా, 500 ఆపరేషన్లు ఆరోగ్యశ్రీలో ప్రతిరోజూ చేస్తుంటే, ఈ రాష్ట్రంలో సగటున 15 వేల నుంచి 20 వేల మందికి ప్రతిరోజు హాస్పిటల్‌లో అడ్మిషన్ అవుతున్నారు. ఈ 20 వేల మందిలో 500 మందికి ఆపరేషన్‌లు చేసి, మిగతా 14,500 మంది లేక 19,500 మంది వాళ్ల బ్రతుకులను బుగ్గిపాలు చేస్తున్నారు. మొన్ననే ఆరోగ్య మంత్రి గారు రూ॥77 కోట్ల రూపాయలు మేము ప్రభుత్వ ఆసుపత్రులన్నింటికి టీచింగ్ ఆసుపత్రుల నుంచి పీ.హెచ్.సి ఆసుపత్రుల దాకా డబ్బులిస్తున్నామని చాలా సగర్వంగా చెప్పారు. వెయ్యి కోట్ల రూపాయలు, 1,80,000 మంది ఆపరేషన్ల కోసం ఖర్చుపెడుతూ, మొత్తం రాష్ట్రంలో వున్న ఆరోగ్యవ్యవస్థలో మందుల కోసం ప్రభుత్వమే చెబుతున్న లెక్కల ప్రకారం పెడుతున్న ఖర్చు కేవలం రూ॥77 కోట్లు. దాన్లో నలభై శాతమేమో టీచింగ్ జనరల్ హాస్పిటల్స్, మిగతావన్నీ మిగిలిన స్థాయిల్లో, ఎలాంటి ఆరోగ్యం అందుతోంది? ఎక్కడుంది ఆరోగ్యం? అధ్యక్షా, ఆరోగ్యశ్రీ పరిష్కారం కానేకాదు. ఈ వేళ కూడా బాగా అభివృద్ధి చెందిన సంపన్న దేశాల్లో కూడా విద్యని, ఆరోగ్యానికి పెద్దపీట వేసి చట్టసభల్లో చర్చంతా దాని గురించే జరుపుతున్నారు. అమెరికాలో జార్జ్‌బుష్ వున్న కాలంలో కూడా, పేదల గురించి పట్టించుకోడు అనుకున్న వాడు వున్న కాలంలో కూడా అమెరికాలో No child left behind Act తీసుకొచ్చారు. అలాగే, ఈ వేళ అమెరికాలో చర్చంతా కూడా ఆరోగ్యం అందరికీ అందించడమెలా అన్నది. బ్రిటన్‌లో నేషనల్ హెల్త్ సర్వీస్, కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ కానీ, నిరుపేదలున్న దేశంలో విద్య అని, ఆరోగ్యమని ఏదో ఒక మాట చెప్పడం

కేవలం ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసపుచ్చడం తప్ప, పేదరికాన్ని తొలగించడం కోసం కావాల్సిన ఆరోగ్యాన్ని, నైపుణ్యాన్ని ఇచ్చేటువంటి శక్తిగానీ, ఆలోచన గానీ ప్రభుత్వాలకు లేదు. కఠోర వాస్తవాన్ని తెలియజేస్తున్నాను.

**డా॥ జయప్రకాష్ నారాయణ :** వస్తున్నాను అధ్యక్షా... ఇక ప్రభుత్వం పూర్తిగా కేంద్రీకరించింది.

**డా॥ జయప్రకాష్ నారాయణ : (కం)** ఈ వేళ జాతీయ స్థాయి నుంచి 32 శాతం కేవలం పన్నుల్లో వాటాగా రాష్ట్రానికి వస్తుంది. ఇటీవలిదాకా 30.5 శాతం వచ్చేది. మన ముఖ్యమంత్రిగారు బడ్జెట్ ప్రవేశపెట్టాక, దానిని 13వ ఆర్థిక సంఘం నివేదిక ప్రకారం 32 శాతం చేశారు. అదికాకుండా, మిగిలిన Grants in - aid గాని లేదా Centrally Sponsored Schemes గాని కలిపినట్లయితే, జాతీయంగా ప్రభుత్వ ఆదాయంలో దాదాపు 46 శాతం రాష్ట్రానికి వస్తున్నది. రాష్ట్రం నుండి స్థానిక ప్రభుత్వాలకు ఎంత ఇస్తున్నారు? కేంద్రం నుంచి స్థానిక ప్రభుత్వాలకు ప్రత్యక్షంగా వచ్చే నిధులంత కూడా లేదు. పూర్తిగా ప్రభుత్వాన్ని కేంద్రీకరించిపారేశారు. జిల్లాలు గానీ, పట్టణాలుగానీ, నగరాలుగానీ, గ్రామాలుగానీ వాటి ఘోషే పట్టించుకునేది లేదు. రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఇంకా ఏర్పాటు చేయలేదు. రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోంది. ఏర్పాటు చేసినప్పుడు పట్టించుకోవడం లేదు. జిల్లాలకు అధికారం లేదు. నగరాలకు అధికారం లేదు. జిల్లా బడ్జెట్లు లేవు. గతంలో అధ్యక్షా.. ఈ రోజు ప్రాంతీయ ఉద్యమాలు చెలరేగుతున్న నేపథ్యంలో 1973–74 సంవత్సరాలలో ప్రతి జిల్లాకి కేటాయింపుల్ని, ప్రతి ప్రాంతానికి కేటాయింపుల్ని చూపెట్టారు. కనీసం ముఖ్యమంత్రిగారు ఈ రోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల్లో అపోహలను తొలగించడం కోసం జిల్లావారీగా, ప్రాంతాలవారీగా కేటాయింపులు చూపెడతారని ఆశించాం. కానీ దాని ఆలోచనే లేదు. ఇక ప్రాంతీయ కమిటీలు ఏర్పాటు చేసి, వారి నిధుల్ని వారికే ఇచ్చి, మీరు చూసుకోండని చెప్పారంటే గుండె కోత పోతుంది, గుండె మంట తగ్గుతుంది, విశ్వాసం కుదురుతుంది. జిల్లాలకు అధికారం ఇవ్వకుండా, ప్రజల చేతులకు అధికారాన్ని ఇవ్వకుండా, ప్రజల బాధ్యతని వారి చేతుల్లో పెట్టకుండా మీరు ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేరు. వారికి నమ్మకాన్ని కలిగించలేరు. పేదరికాన్ని తొలగించలేరు.

హైదరాబాద్ నగరం మొత్తం.. రాష్ట్ర రాజకీయ, ఆర్థిక వ్యవస్థ అంతా కూడా హైదరాబాద్ నగరం చుట్టూ తిరుగుతుంది. ఈవేళ ప్రాంతీయ ఉద్యమాలకు కారణం కూడా హైదరాబాద్ నగరమే.. ఎందుకని? గ్రామాల నుంచి లక్షలాది మంది పొట్టచేత పట్టుకుని వలసిపోతున్నారు. రూ॥13 వేల కోట్లు మీరు రుణాలు మాఫీ చేసినా, వ్యవసాయ రంగంలో Interest Subsidy లు ఇస్తున్నా....

**డా॥ జయప్రకాష్ నారాయణ :** నేను అర్థం చేసుకోగలను అధ్యక్షా.. రూ॥13 వేల కోట్ల రుణమాఫీ చేసినా.. వడ్డీలలో రాయితీలిచ్చినా.. ఉచితంగా విద్యుత్ ఇచ్చినా.. పదుల వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఇరిగేషన్ తీసుకువస్తున్నామని చెప్పి అనుకొంటున్నా.. ఫెర్టిలైజర్ సబ్సిడీ జాతీయ స్థాయి నుంచి వేలాది కోట్లు ఇచ్చినా ఈ రోజు మిత్రులు చెప్పినట్లుగా 40 లక్షల టన్నులు, కొద్దికాలం కాస్త వర్షం తగ్గినా మళ్ళీ తర్వాత మొత్తం మీద వర్షం బాగానే పడింది. కొద్దిగా వర్షం తగ్గగానే మనకు ఉత్పత్తి పడిపోతున్నది. అంటే వ్యవసాయాభివృద్ధి అంతా కూడా కాగితాల మీదే కనిపిస్తోంది, వరుణ దేవుడి వలన కనిపిస్తోంది. ఎక్స్‌టెన్షన్ ఎక్కడున్నది? ఈవేళ ప్రజలకి, రైతులకి నిజంగా సాంకేతిక విజ్ఞానం ఎక్కడ అందుతున్నది?

ఒక్కసారి పంట పండిస్తే మార్కెటింగ్ సౌకర్యం ఎక్కడున్నది? మార్కెటింగ్ సౌకర్యం ఒకవేళ ఉన్నా కూడా వాల్యూ ఎడిషన్ ఎక్కడున్నది? పంట ఎక్కువ పండితే ధర తగ్గిపోవడం తప్ప, పంట పండటం వలన రైతుకు లాభం లేకుండా పోతున్నది. అందుకే అధ్యక్షా, వెయ్యి చిన్న పట్టణాలను ఏర్పాటు చేసి, అక్కడ Extension, Marketing, Agro Processing, చిన్న పరిశ్రమలు, నైపుణ్యం, దానితోబాటు ఉపాధి, విద్య, ఆరోగ్యం, మంచి జీవిత ప్రమాణాలు, దాని కోసం బడ్జెట్‌లో రూ॥10 వేల కోట్లు కేటాయిస్తారని ఆశించాను. అది చేసినట్లయితే, ఏటా 10 లక్షల మందికి ఉపాధి వచ్చుండేది. 5 ఏళ్లలో 50 లక్షల మందికి ఉపాధి దొరికేది, ఈ వలసలు తగ్గేవి. చివరికి వస్తున్నాను. మౌలికమైన పరిపాలనలో భూమిని గూర్చి ఇటీవల చర్చకు కూడా వచ్చింది. భూమి రికార్డుల్లో దాదాపు 50 శాతం రికార్డులు లేవు. ఎప్పుడో వందేళ్ల క్రితం సర్వే జరగడమే కాదు, 50 శాతం రికార్డులు అధికారికంగా ఇచ్చిన మాట, చాలా జిల్లాల్లో 50 శాతం రికార్డులు గాయబ్ అయిపోయాయి. అసలు Land records లేవు FMBS లేవు.

పోలీసు.. Modernization కోసం అట్లాగే ప్రతి జిల్లాకి Forensic Lab కోసం Independent Crime Investigation - నేర పరిశోధన స్వతంత్ర ప్రతిపత్తి కోసం కేటాయింపులు చేస్తారనుకున్నాను. అవేవి కనిపించడం లేదు. న్యాయ వ్యవస్థ... జాతీయ స్థాయిలో లోక్‌సత్తా చేసిన పోరాటం

వల్ల స్థానిక న్యాయాలయాల కోసం చట్టం వస్తే, ఢిల్లీ నుంచి డబ్బులిస్తామయ్యా, ప్రతి మండలంలో కోర్టు పెట్టండి, చిన్న కేసులన్నీ కూడా పరిష్కారమవుతాయని చెపుతుంటే, మన రాష్ట్రంలో డబ్బులిస్తామన్నా కూడా కోర్టులు పెట్టడానికి ఏమాత్రం ఇంగిత జ్ఞానం లేదు. ఈ బడ్జెట్‌లో దాని గురించి ప్రస్తావనే లేదు.

**డా॥ జయప్రకాష్ నారాయణ :** ఇక మౌలిక సదుపాయాలు అధ్యక్షా.. రోడ్ల విషయంలో బడ్జెట్ బాగా చూపెడుతున్నారు సంతోషం. ఈ సంవత్సరం ఖచ్చితంగా జాతీయ స్థాయిలో రోడ్లు చూపెట్టినట్లుగా, పెద్దఎత్తున చేపట్టడం కోసం పథకాలు రూపొందించారు, సంతోషం. కాని, దీర్ఘకాలికంగా ఫ్లడ్ రిలీఫ్ ఇటీవల వచ్చిన వర్షాలు, ఈ వరదల నేపథ్యంలో పెద్దఎత్తున దీర్ఘకాలికంగా మళ్లీ వరదల నుంచి తట్టుకోవడానికి వీలుగా ఏర్పాటు చేస్తారనుకుంటే.. ఒక్క రూపాయి కూడా కేటాయింపులు చూపెట్టలేదు.

**డా॥ జయప్రకాష్ నారాయణ :** విద్యుత్ విషయంలో, గుజరాత్‌లో 24 గంటల విద్యుత్ అందుతుంటే.. మన రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో మార్చి మాసంలో కూడా కొరతలుంటున్నాయి. విద్యుత్‌ను 24 గంటలు అందించకుండా గ్రామాలను బాగా చేయలేరు, పారిశ్రామికీకరణను పెంచలేరు, వలసలను ఆరికట్టలేరు. అది కావాలని చెప్పంటే.. ప్రతి గ్రామంలో మీటర్లు కావాలి. నిజాయితీగా విద్యుత్ ఎక్కడికి పోతుందో ఆ దొంగతనాన్ని అరికట్టాలి. సాంకేతిక నైపుణ్యాన్ని పెంచాలి. నిజంగా ప్రజలు కోరుకుంటుంది 24 గంటలు అందే విద్యుత్తు. మాటలతో కాదు లోక్‌సత్తా చేసి చూపెట్టింది కొన్ని జిల్లాల్లో సబ్ స్టేషన్లలో ఈ విద్యుత్ పంపిణీలో నష్టాలను నివారణ చేసి. గ్యాస్ గ్రిడ్.. ఎన్నిసార్లు చెప్పినా గ్యాస్ గ్రిడ్ కోసం ఈ సారి ఒక్క రూపాయి కూడా కేటాయింపు లేదు. అలాగే ఇరిగేషన్ గురించి ప్రస్తావన వచ్చింది. ఇప్పటికైనా సాధ్యాసాధ్యాలను పరిశీలన చేసి నిజంగా రైతుల ప్రయోజనం కోసం పునరాలోచన చేయండి. చివరి మాట పెట్టుబడులు రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో, ప్రభుత్వ పెట్టుబడులేమో.. గతంలో రూ॥16 వేల కోట్లుంటే.. రూ॥14 వేల కోట్లకు పడిపోయింది. ప్రైవేటు పెట్టుబడులు ఎస్ఇజెడ్‌ల బయట అక్కడ ఎంతుందో దేవుడికెరుక, కేవలం రూ॥8,400 కోట్లు మాత్రమే, ఇన్ని లక్షల కోట్ల రూపాయలు మనం బడ్జెట్లో చూపెడుతున్నా.. రూ॥8,400 కోట్లే ప్రైవేటు పెట్టుబడులు, ఇక ఉద్యోగాలెక్కడ? అవినీతి అధ్యక్షా.. అవినీతిని గూర్చి ఒక్క మాట కూడా గవర్నర్ ప్రసంగంలోగానీ, బడ్జెట్లోగానీ లేదు.

**డా॥ జయప్రకాష్ నారాయణ :** అవినీతి.. ఇది కేవలం హాస్యం కాదు అధ్యక్షా.. ఆరోపణల కోసం నేను చెప్పడం లేదు. అవినీతి ఈ రోజు జీవనస్రవంతిలో అంతర్భాగమైంది. కేవలం ఖజానాలో డబ్బు వృధాగా పోవడమే కాదు, కాంపిటీషన్‌ను నాశనం చేస్తోంది. పోటీకి తట్టుకొని, మంచి ప్రమాణాలతో పనులెవరు చేయాలో వారికి కాకుండా లంచాలిచ్చిన వాళ్లకు ఎప్పుడైతే పనులివ్వడం మొదలెడుతున్నామో.. వ్యవస్థ సర్వనాశనమవుతుంది. దానితోబాటు ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. హెరాస్‌మెంట్.. అవినీతి కోసం... అధికారిని నియమించడం కోసం నేను అవినీతికి పాల్పడితే.. వాడు క్రిందవాడిపై అవినీతికి పాల్పడితే.. ఆ క్రిందవాడు పౌరుడి దగ్గర నుండి లంచం తీసుకోకుండా ఒక్క పని చేయడం లేదు. హైరానా పెట్టి ప్రజలను వేధిస్తున్నారు. అధ్యక్షా.. అందుచేతనే.. నేను ఈ వేళ అంకెలతో మాట్లాడే ప్రయత్నం చేయలేదు. రాజకీయ విమర్శ చేయలేదు. ఈ పార్టీ ఆ పార్టీ కాదు. 60 ఏళ్లలో కొంత మంచి చేశాం కానీ, ఎన్నో రంగాలలో పరిస్థితి దారుణంగా ఉంది. ప్రజలు రాజకీయాన్ని పరిపాలనను ద్వేషిస్తున్నారు, అసహ్యించుకుంటున్నారు. ఎందుకు ఈ అసహ్యాన్ని మనమంతా మూట కట్టుకోవాలి? ఈ శాసనసభ్యులు వచ్చింది ప్రజల గౌరవాన్ని పొందడం కోసం. సభ్యులందరి మనసుల్లో ఉంది, ప్రజల్లో ఔన్నత్యాన్ని పెంచాలని మన పదవి కాలంలో మంచి జరగాలని, అది జరగాలంటే అధ్యక్షా...అందరికీ అవకాశాలు రావాలి. బీదరికాన్ని కొనసాగించి సంక్షేమం పేరుతో ప్రజల్ని భిక్షగాళ్లగా చేసే వ్యవస్థకాదు కావాల్సింది. అందరికీ అవకాశాలను ఇచ్చే వ్యవస్థ. అవినీతిని అంతం చేసే వ్యవస్థ.

అధికారాన్ని వికేంద్రికరించే వ్యవస్థ, ప్రజల చేతుల్లో అధికారాన్ని పెట్టే వ్యవస్థ, ప్రతి మండలంలో ఒక పట్టణాన్ని అభివృద్ధి చేసి, లక్షలాది మంది యువతకు ఉపాధి కలిగించే వ్యవస్థ, అలాంటి వ్యవస్థ నిర్మాణం కోసం ఇప్పటికైనా పట్టించుకోండి. ఈ బడ్జెట్లో ముఖ్యమంత్రిగారికి నేను 55 శాతం మార్కులు మాత్రమే ఇస్తాను. మీరు తలసరి వెయ్యి రూపాయల్ని కనీసం పంచాయితీలకు, మున్సిపాలిటీలకు కేటాయించి అధికారాల్ని అక్కడికి పంపించి రూ॥10 వేలకోట్లు ఏటా.. ఉపాధి కల్పనకి, వెయ్యి చిన్న పట్టణాల ఏర్పాటుకి ఇచ్చిన నాడు, నేను ఆ బడ్జెట్లో 90 శాతం మార్కులిస్తాను. వచ్చే ఏడాదికి ముఖ్యమంత్రిగారో వారు పెట్టిన ఆర్థిక మంత్రో ఆ 90 శాతం మార్కుల కోసం ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ, మీకు ధన్యవాదాలు తెల్పుతూ సెలవు తీసుకుంటున్నాను. ■

**(11-03-2010 న జేపీ అసెంబ్లీ ప్రసంగం)**

# మానవాభివృద్ధి సూచికలో కేరళ భేష్

## ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అప్లయిడ్ మ్యాన్‌పవర్ రీసెర్చి నివేదిక

దేశంలో మానవాభి వృద్ధి సూచి గణనీయంగా 21 శాతం మేరకు పెరిగింది. అయితే ఆరోగ్యం, పౌష్టి కాహారం, పారిశుద్ధ్యం వంటి అంశాలు ఇప్పటికీ కీలకమైన సవాళ్లు గానే నిలుస్తున్నట్టు 2011 భారత మానవాభివృద్ధి సూచి నివేదిక హెచ్చరించింది. గ్రామీణాభివృద్ధి మంత్రి జైరాం రమేశ్ సమక్షంలో... ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాంటెక్ సింగ్ ఆహ్లువాలియా ఈ నివేదికను విడుదల చేశారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అప్లయిడ్ మ్యాన్‌పవర్ రీసెర్చి రూపొందించిన ఈ నివేదికలో కేరళ అన్ని రాష్ట్రాల్లోకెల్లా అగ్రస్థానంలో నిలిచింది. అక్షరాస్యత, నాణ్యమైన ఆరోగ్యసేవలు, ప్రజల వినియోగ వ్యయం వంటి విషయాల్లో కేరళ అన్నింటికన్నా ముందు నిలవటం గమనార్హం. మానవాభివృద్ధి సూచిలో ఢిల్లీ రెండోస్థానంలో, హిమాచల్‌ప్రదేశ్ మూడోస్థానంలో నిలవగా... గోవా నాలుగోస్థానం దక్కించుకుంది. తాజా మానవాభివృద్ధి సూచిలో పేర్కొన్న ముఖ్యమైన అంశాలు...

- ★ అగ్రస్థానాల్లో కేరళ, ఢిల్లీ, హిమాచల్, గోవా
- ★ పక్కా గృహాల్లో 66% మంది నివాసం
- ★ 19% మంది పిల్లలు ఇంకా బడికి బయటే
- ★ 7 రాష్ట్రాల్లో 75% మందికి మరుగుదొడ్లు లేవు
- ★ ఆకలి గుజరాత్‌లోనే అధికం
- ★ నాలుగు రాష్ట్రాల్లోనే 60% మంది పేదలు

★ గత దశాబ్దంలో మన మానవాభివృద్ధి సూచి గణనీయంగా వృద్ధి చెందింది. 1999-2000లో 0.387గా నమోదైన సూచి 2007-08లో 21% మేరకు పెరిగి 0.467కు చేరుకుంది.

★ దేశంలో మూడింట రెండువంతుల కుటుంబాలు పక్కా గృహాల్లో నివసిస్తున్నాయి. నాలుగింట మూడొంతుల కుటుంబాలు గృహావసరాల కోసం విద్యుత్తు సదుపాయం పొందుతున్నాయి.

★ జనాభాలో 66% మంది ప్రజలు పక్కా గృహాల్లో నివసిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పక్కా ఇళ్లు గల కుటుంబాల శాతం 2002-03లో 36% ఉండగా...2008-09లో 55 శాతానికి ఎగబాకింది.

★ దేశంలో 6-17 ఏళ్ల పిల్లల్లో 19% మంది ఇంకా బడి బయటే ఉండిపోతున్నారు. ఇలాంటి వారిలో బీహార్, అస్సాం పిల్లల సంఖ్యే అధికం.

★ విద్యాహక్కు చట్టం అమలవుతున్నప్పటికీ పాఠశాల విద్యను నాణ్యత, సిబ్బంది కొరత వంటి పలుసవాళ్లు పట్టి పీడిస్తున్నాయి.

★ మనదేశంలో 74% మంది అక్షరాస్యులు ఉన్నారు ఈ విషయంలో ఎస్సీ, ఎస్టీ, ముస్లింలు క్రమంగా జాతీయ సగటును అందుకుంటున్నారు.

★ ఎస్సీ, ఎస్టీలతో పోలిస్తే ముస్లింలు అధిక సంఖ్యలో పక్కా గృహాల్లో నివసిస్తున్నారు. ఇందుకు వాళ్లు పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా కేంద్రీకృతం కావటమే కారణమవుతోంది.

★ ఛత్తీస్‌గఢ్, ఒడిషా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్, అస్సాం రాష్ట్రాలు అభివృద్ధి సూచిలో వెనకబాటుతనాన్ని కొనసాగిస్తూనే వస్తున్నాయి. జాతీయ సగటుకన్నా కిందనే ఉండిపోతున్నాయి.

★ బీహార్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిషా, అస్సాం వంటి కొన్ని రాష్టాలు మానవాభివృద్ధి సూచి మెరుగుదలలో గుణాత్మక పరిణితి సాధించాయి.

★ మొత్తంమ్మీద దేశవ్యాప్తంగా చదువు సూచిక 28.5 శాతం పెరగటంతో మానవాభివృద్ధి సూచిక కూడా గణనీయంగా మెరుగునపడటానికి దోహదం చేసింది. చదువు సూచికలో కేరళ 0.92 తో కేరళ అన్నింటికన్నా ముందు నిలవగా... 0.41తో బీహార్ అట్టడుగున ఉంది.

★ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో

# రాష్ట్రంలో గ్రామీణ విద్య... ఉత్త డొల్ల!

## అసర్ సర్వేలో వెల్లడైన అంశాలు

**- ప్రాథమిక విద్యార్థుల్లో నైపుణ్య లేమి**

**- మామూలు పదాలు, లెక్కల్లోనూ తడబాటు**

**- సొంత వాక్య నిర్మాణమూ చేతకావటం లేదు**

**- విద్యాప్రమాణ వార్షిక నివేదికలో బట్టబయలు**

మనదేశంలో గ్రామీణ ప్రాంతాల్లో విద్యాబోధనలోని డొల్లతనం మరోసారి బయటపడింది. ప్రాథమిక విద్యార్థుల్లో నైపుణ్య లేమి కొట్టొచ్చినట్టు కనబడుతున్నట్టు తాజా అధ్యయనం ఒకటి తేల్చి చెప్పింది. దీని ప్రకారం మూడో తరగతి విద్యార్థులు ఒకటో తరగతి పుస్తకాలను సైతం సరిగా చదవలేకపోతుండగా.. నాలుగో తరగతి పిల్లలు ఒకటో తరగతి లెక్కలనైనా చేయలేకపోతుండటం గమనార్హం. చాలా మంది విద్యార్థుల్లో భాష, గణితంలో నైపుణ్యం ఉండాల్సిన దానికన్నా రెండంచెలు తక్కువగానే ఉంది. సొంతంగా వాక్యాలను రాసే సామర్థ్యమూ అట్టడుగును ఉండటం దయనీయం. గ్రామీణ భారత్‌లో, బోధన, అభ్యాసంపై విద్యాప్రమాణ వార్షిక నివేదిక (ఏఎస్ఈఆర్)లో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. యునిసెఫ్, యునెస్కో సహకారంతో నిర్వహించిన ఈ

చదువు సూచి గణనీయంగా మెరుగుపడింది.

- ★ చదువు సూచితో పోలిస్తే ఆరోగ్యసూచి తక్కువ వృద్ధిని సాధించింది. ఇది కేరళలో 0.82 ఉండగా.. అస్సాంలో 0.41గా నమోదైంది.
- ★ దేశంలోని సగం మందికి పైగా మహిళల రక్తహీనతతో బాధపడుతున్నారు.
- ★ 2008-09లో జనాభాలో సగం మందికి పారిశుద్ధ్య సదుపాయం అందుబాటులో ఉన్నప్పటికీ ఈ విషయంలో రాష్ట్రాల మధ్య చాలా వ్యత్యాసం కనబడుతోంది.
- ★ మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒరిస్సా, ఉత్తరాఖండ్‌లోని 75% కుటుంబాలకు మరుగుదొడ్ల సౌకర్యాలు లేనేలేవు.
- ★ నిర్మల్ గ్రామ్ పురస్కారాలను పొందిన గ్రామాల్లోనూ మరుగుదొడ్లను స్నానం చేయటానికి, బట్టలు ఉతకటానికి, వస్తువులు దాచుకోవటానికే ఉపయోగిస్తుండటం గమనార్హం.
- ★ ఆహారంలో కేలరీల వినియోగం పడిపోతుంది. పేద వాళ్లు సిఫారసు చేసిన మోతాదు కన్నా చాలా తక్కువగా కేలరీలు తీసుకుంటున్నారు.
- ★ పారిశ్రామికంగా తలసరి ఆదాయం అత్యధికంగా గల రాష్ట్రాల పరంగా చూస్తే... ఆకలి, పౌష్టికాహారం విషయంలో గుజరాత్ పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఎస్సీ, ఎస్టీ మహిళల్లో పౌష్టికాహార లోపం గుజరాత్‌లోనే ఎక్కువ. మానవాభివృద్ధి సూచిలో గుజరాత్ స్థానం 10 నుంచి 11వ స్థానానికి దిగజారింది.
- ★ తక్కువ బరువు పిల్లల జననం, పిల్లలు తగినంత బరువు లేకపోవటం వంటి విషయాల్లో మనదేశం పరిస్థితి బ్రిక్, సార్క్ దేశాల్లోని మిగతావాటి కన్నా చాలా అధ్వానంగా ఉంది.
- ★ టెలీ-సాంద్రత వృద్ధి వేగం గణనీయంగా పెరిగింది. ఇది 2008లో 22% మాత్రమే కాగా 2010 డిసెంబరుకల్లా 66 శాతానికి చేరుకుంది.
- ★ వివిధ ఆరోగ్యపరమైన సూచికల్లో ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని ఎస్సీ, ఓబీసీలు, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని ఎగువ కులాల వారి కన్నా మెరుగ్గా ఉన్నారు. ఇందుకు సుపరిపాలన, సామాజికంగా సంఘటితం కావటం దోహదం చేస్తున్నాయి.

మొత్తం పేదవారి సంఖ్యలో 60% మంది బీహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌ల్లోనే ఉన్నారు. కొన్ని సంవత్సరాలుగా పేదరికం తగ్గుతున్నప్పటికీ, పేదరిక నిర్మూలనలో ఈ రాష్ట్రాలు అట్టడుగు స్థాయిలోనే ఉన్నాయి. ■

అధ్యయనంలో ఐదు రాష్ట్రాల్లో 30 వేల మంది విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ రాష్ట్రాల్లో అస్సాం, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్‌లతో పాటు ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది.

## తాజా నివేదికలో కొన్ని ముఖ్యాంశాలు...

- రెండో తరగతి విద్యార్థుల్లో 30% మంది మాత్రమే ఒకటో తరగతి పుస్తకంలోని కొన్ని మామూలు పదాలను సరిగా చదవగలుగుతున్నారు. మూడో తరగతి విద్యార్థుల్లో 40% మంది మాత్రమే వీటిని తప్పులు లేకుండా పలుకుతున్నారు.
- రెండు,నాలుగో తరగతి విద్యార్థుల్లో చాలామంది తేలికైన పదాలను సైతం సరిగా రాయటం లేదు. వీరిలో 75% మంది మాత్రమే ఒకటో తరగతిలో బోధించే ఒక అంకె లెక్కలను చేయగలుగుతున్నారు.
- 11 వేల మంది ఐదో తరగతి విద్యార్థులను పరీక్షించగా.. ప్రతి పదిమందిలో ముగ్గురు మాత్రమే మూడో తరగతి స్థాయి అంశాలను తప్పులు లేకుండా, గడగడా చదవగలిగారు.
- నాలుగో తరగతి విద్యార్థులు 100లోపు అంకెలు, సంఖ్యలను బాగానే గుర్తుపడుతున్నప్పటికీ... 1000లోపు అంకెలు, సంఖ్యలను పోల్చుకోవటంలో సుమారు 70% మంది తికమక పడుతున్నారు. వీళ్లు మామూలు లెక్కలను తేలికగానే చేస్తున్నప్పటికీ... వాటిని మాటల రూపంలో చెబితే మాత్రం తెల్లబోతున్నారు.
- సుమారు పావు వంతు తరగతుల్లో మాత్రమే విద్యార్థులు ఉపాధ్యాయులను ప్రశ్నలు అడగుతున్నారు. ఐదింట ఒక వంతు తరగతుల్లోనే ఉపాధ్యాయులు పిల్లలతో నవ్వుతూ మాట్లాడుతున్నారు.
- బడిలో బోధించే భాష... ఇంట్లో మాట్లాడే భాషకు విరుద్ధంగా ఉండటంలో పాఠాలను నేర్చుకోవటంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో బడికి రావటాన్ని తరచుగా మానేస్తున్నారు.
- నాలుగింట మూడొంతల తరగతి గదుల్లో రెండు, మూడో తరగతి పిల్లలు కలిసే కూచుంటున్నారు.
- ప్రతి 10 మందిలో ఏడుగురు విద్యార్థులే వయసు తగిన తరగతుల్లో ఉన్నారు.
- ప్రతి 10 మందిలో ఆరుగురు విద్యార్థుల తల్లులు నిరక్షరాస్యులే.
- సగం మందికి పైగా విద్యార్థులకు ఇంట్లో ఇతర పుస్తకాలేవీ అందుబాటులో ఉండటం లేదు.
- బడిలో గ్రంథాలయాలు ఉన్నప్పటికీ పావు వంతు విద్యార్థులైనా అటువైపు వెళ్లటం లేదు.
- విద్యాహక్కు చట్టం నిబంధనల మేరకు చాలా బడుల్లో తాగునీరు, మరుగుదొడ్డి సదుపాయం ఉంది. కానీ బాలికల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు కొన్నింటిలోనే ఉన్నాయి.
- సమయపాలనను పాటించని బడుల్లో కన్నా వాటిని పాటిస్తున్న పాఠశాలల్లోనే మెరుగైన ఫలితాలు కనిపిస్తున్నాయి.

## కొన్ని సూచనలు ఇవీ...

- పిల్లలు తరగతులుకు సరిగా హాజరవుతున్నారో లేదోననే దానిపై నిరంతరం కనిపెట్టుకునే వ్యవస్థను ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. నైపుణ్యంతో కూడిన చదువుల కోసం ఇదెంతో ఆవశ్యకం.
- ప్రాథమిక పాఠశాలల్లోని చాలా తరగతిగదుల్లోని సౌకర్యాలు పిల్లలకు అనుగుణంగా లేనేలేవు. పిల్లలకు అనుకూలమైన చదువు విషయాన్ని పునర్ నిర్వహించుకోవాలి.
- తేలికగా అర్థమయ్యేలా, వయసుకు తగినట్టుగా, వాస్తవ దృక్పథంతో ఉండేలా పాఠ్య పుస్తకాలను వెంటనే సంస్కరించాలి. అవి విద్యాహక్కుచట్టం లక్ష్యాలను సాధించే విధంగా తీర్చిదిద్దాలి.
- అర్హత, శిక్షణతో పాటు ఉపాధ్యాయుడికి బోధనా సామర్థ్యం కూడా అత్యవసరం. భర్తీ పద్ధతుల్లో పిల్లలకు అంశాలను విశదీకరించటంలో ఉపాధ్యాయుడి గల సామర్థ్యాన్ని కూడా అంచనా వేయాలి. ■

# భారత్‌లో పేదరికానికి దారి అనారోగ్యమే

## ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక

- **మెడికల్ బిల్లులతో జనం దివాలా**
- **పేదరికంలోకి నెడుతున్న ఆస్పత్రి వ్యయం**
- **ఆదాయంలో 70 శాతం వైద్యానికి...**

ఐక్యరాజ్యసమితి భారతదేశంలో పేదరికం విచిత్రవిన్యాసాలు చేస్తోంది. డబ్బులేకపోవడం, సంపాదించలేకపోవడం పేదరికానికి కారణాలని చాలామంది అనుకొంటారు. కానీ, మరో వింత కారణం చాలామందిని దారిద్ర్యరేఖ దిగువకు (బిపిఎల్) బలవంతగా నెడుతోంది. అది వైద్యం... అవును. వైద్యమే, రోగికి వైద్యం చేయించి, సాధారణ జీవితం గడిపేవారు పేదల జాబితాలో చేరిన వాళ్లు ఇక్కడున్నారు. భారతదేశం జనాభాలో 16శాతం మంది చాలా బలవంతంగా పేదరికంలోకి నెట్టివేయబడ్డారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) తెలిపింది. మెడికల్ బిల్లుల వల్ల చాలామంది దివాలా తీస్తున్నారు. కుటుంబంలో ఎవరైనా అనారోగ్యం పాలైతే రోగనిర్ధారణకు (డయాగ్నసిస్), మందులకు, ఆస్పత్రి ఖర్చులకు, వైద్యానికి అయ్యే వ్యయం భరించలేక లక్షలాది మంది భారతీయులు పేదరికం కోరల్లో చిక్కుకుంటున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ అధికారి ఒకరు వెల్లడించారు.



భారతీయుల్లో చాలామంది తమ ఆదాయంలో 70శాతం మందులు, ఆరోగ్య సంరక్షణకు ఉపయోగిస్తారని డబ్ల్యూహెచ్‌ఓ ప్రాంతీయ సలహాదారు కేథలీన్ ఎ హాలోవే చెప్పారు. శ్రీలంక వంటి ఇతర ఆసియా దేశాల్లో వైద్యం కోసం అక్కడి ప్రజలు తమ ఆదాయంలో 30-40 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారు. 'అసలు సమస్య ఏమిటంటే, ఇంత ఖర్చు చేసినా, నాణ్యమైన మందులు ఆరోగ్య రక్షణ సదుపాయాలూ లేక వారింకా అంటువ్యాధులతో సతమతమవుతూనే ఉన్నారు. తమ ఆదాయంలో శక్తికి మించి మందులు, ఆరోగ్యరక్షణ సేవలకు ఖర్చు చేస్తుండడం వల్ల భారతదేశ జనాభాలో 3.2 శాతం మంది అప్పులపాలై, దారిద్ర్యరేఖ దిగువకు (బిపిఎల్) దిగజారుతున్నారు' అని హాలోవే చెప్పారు. ఢిల్లీ సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ రేషనల్ యూజ్ ఆఫ్ డ్రగ్స్ (డిఎస్‌పిఆర్‌యుడి)- ప్రపంచ ఆరోగ్యసంస్థ (హు) సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో హాలోవే ఈ విషయం చెప్పారు.

జనవిజ్ఞాన శాస్త్రాల భారతీయ సంస్థ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్) హు ఆరు రాష్ట్రాల్లో జరిపిన సర్వే ఫలితాలను చూస్తే ఆశ్చర్యమేస్తుంది. భారత దేశంలో తక్కువ ఆదాయం కల 40 శాతం పైగా కుటుంబాల తమ ఆరోగ్య అవసరాలకోసం ఖర్చుచేయడానికి బయట నుంచి అప్పులు తెస్తున్నారని సర్వే వెల్లడించింది. ఈ పరిస్థితివల్ల జనాభాలో 16 శాతం కుటుంబాలు బలవంతంగా పేదరికంలోకి కూరుకుపోతున్నాయని (దారిద్ర్యరేఖకు దిగువన) ఈ అధ్యయనం వెల్లదించింది. వైద్యానికి, మందులకు అయ్యే వ్యయం ఒకవైపు ప్రజలను భయపెడుతుంటే, మరోవైపు... తమకు నాసిరకం మందులు ఇస్తున్నారన్న వాస్తవాన్ని వారు గుర్తించడంలేదని కూడా ఈ సర్వేలో తెలిసింది.

'డాక్టర్లు రాసిచ్చిన మందులవల్ల లేనిపోని కొత్త సమ్యలను (సైడ్ ఎఫెక్ట్స్) వస్తున్నాయని భారతీయ వైద్య మండలి (మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా- ఎంసిఐ)కి ఎన్నో ఫిర్యాదులు అందాయి. గ్రామీణ ప్రజల్లో మెడికల్ కౌన్సిల్ పట్ల అవగాహన తక్కువగా ఉండడం వల్ల ఫిర్యాదులు చాలావరకు నగరాల నుంచే అందుతున్నాయి' అని ఎంసిఐ కార్యదర్శి సంగీతశర్మ చెప్పారు. ప్రభుత్వా స్పత్రులకు సమస్యల పరిష్కార కమిటీలు ఉన్నా, వాటి గురించి చాలామందికి తెలీదు' అని ఆయన అన్నారు. ■

# రాష్ట్రంలో నిరక్షరాస్యులు

రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోందని చంకలు గుద్దుకుంటున్న వారికి నిజంగా ఇది చేదు వార్తే. అన్ని రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తోన్న రాష్ట్రం అన్నింటికీ మూలమైన విద్యలో మాత్రం నానాటికీ తీసికట్టుగా మారుతోంది. "విద్యలేని వాడు వింతపశువు" అన్న నానుడినుంచైనా దూరం కావడానికి ఆధునిక మానవుడు ప్రయత్నించడంలేదు. ఇప్పటికీ రాష్ట్ర జనాభాలో మూడింట రెండువంతుల మందికి విద్య అందని ద్రాక్షే అవుతోంది. ప్రాథమిక విద్య మనందరి బాధ్యత అంటున్న ప్రభుత్వాలు ఆ దిశలో చొరవ చూపడంలేదనే విమర్శలు పెరుగుతున్నాయి. నిరక్షరాస్యుల జాబితా అంతకంతకూ పెరుగుతుండటం ఆందోళన కల్గిస్తోంది.

మానవాభివృద్ధికి బాటలు వేసే కీలక అంశాల్లో ప్రధానమైన విద్యారంగంలో రాష్ట్ర ం కునారిల్లుతోంది. దేశంలోని 23 ప్రధాన రాష్ట్రాల్లో చిట్టచివరి స్థానం బీహార్‌ది కాగా అడుగునుంచి నాలుగో స్థానంలో మనం ఉండటం సిగ్గుపడే అంశమే. మన ఘనకీర్తి కలిగిన రాష్ట్రం జాతీయ సగటు కంటే దిగువకే నమోదైంది. జాతీయ సగటు 74 కాగా రాష్ట్రం రేటు 67.7 శాతమే కావడం గగుర్పొడిచేదే. విద్యావంతులను, మేధావులను కలవరపర్చే మరో అంశం ఏటికేడు అక్షరాస్యత పెరుగుదల అంతగా పెరుగుదల నమోదుకాకపోవడమే. బీహార్, రాజస్థాన్, జార్ఖండ్‌ల సరసన మన రాష్ట్రం చోటుసాధించింది. మన పక్క రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, రెండూ కూడా జాతీయ సగటు కంటే ముందు వరుసలో నిల్చి మనకు అందనంత దూరంలో ఉన్నాయి. కేరళ రాష్ట్రం ఎప్పటికప్పుడు విద్యకు అగ్రతాంబూలం ఇస్తూ తమ స్థానాన్ని పదిలం చేసుకుంటోంది. ఇక్కడ వందశాతంతో అగ్రస్థానం హవా కొనసాగుతోంది.

ఇక మనరాష్ట్రంలో జిల్లాల వారీగా అక్షరాస్యత వృద్ధిరేటు దారుణంగా పడిపోతోంది. పట్టణాలు కాస్త మెరుగైన ఫలితాలు సాధిస్తోండగా గ్రామాల్లో అక్షరాస్యత కుంటుబడుతోంది. రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్ జిల్లా 80.96 శాతంతో మొదటి స్థానం సాధించిగా, శివారు జిల్లా రంగారెడ్డి 78.05 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. ఇక అన్ని రంగాల్లో అట్టడుగున నిలుస్తూ నానాటికీ అభివృద్ధిలో వెనకడుగు వేస్తోన్న పాలమూరు జిల్లా అక్షరాస్యతలోనూ తన దీనాదిపత్యాన్ని చాటుకుని 56.06శాతంతో చిట్టచివరి శాతాన్ని కైవసం చేసుకుంది.

మన రాష్ట్ర అక్షరాస్యతా చరిత్రను ఒకసారి అవలోకిస్తే 80వ దశకంలో అక్షరాస్యతా వృద్ధిరేటు 14శాతం. అది 90లలో 17శాతానికి పెరిగింది. 2001-2011ల మధ్య ఈ రేటు అకస్మాత్తుగా 6.6శాతానికి కనిష్టంగా పడిపోయింది. పెరిగిన

**గత పదేళ్లలో జనాభా పెరుగుదల, అక్షరాస్యత వివరాలు ఇలా ఉన్నాయి.**

| వివరాలు | 2011 | 2001 |
|---|---|---|
| జనాభా | 84,665,533 | 76,210,007 |
| పురుషులు | 42,509,381 | 38,527,413 |
| స్త్రీలు | 42,155,652 | 37,682,594 |
| పెరుగుదల వృద్ధిశాతం | 11.10 | 13.86 |
| స్త్రీ, పురుషులతేడా | 992 | 978 |
| అక్షరాస్యతశాతం | 67.66 | 6.47 |
| పురుషుల్లోశాతం | 75.56 | 71.16 |
| స్త్రీలశాతం | 59.74 | 50.29 |
| మొత్తం అక్షరాస్యులు | 51,438,510 | 39,934,323 |
| పురుషుల్లో అక్షరాస్యులు | 28,759,782 | 23,444,788 |
| స్త్రీ అక్షరాస్యులు | 22,678,728 | 16,489,535 |

| జిల్లా | అక్షరాస్యతాశాతం |
|---|---|
| హైదరాబాద్ | 80.96 |
| రంగారెడ్డి | 78.05 |
| కృష్ణా | 74.37 |
| కర్నూలు | 61.13 |
| విజయనగరం | 59.49 |
| మహబూబ్‌నగర్ | 56.06 |

# మాతా, శిశు సంరక్షణ ఎంతో ముఖ్యం

**వారి ఆహార ఉత్పత్తుల్లో ప్రభుత్వ నిబంధనలు సబబే : సుప్రీం**

పాలిచ్చే తల్లుల భద్రత చాలా ముఖ్యమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇందుకోసం వారికి సంబంధించిన ఫోర్టిఫైడ్, బ్లెండెడ్ ఆహారం తయారీకి ఆటోమేటెడ్ యంత్రాల వాడకాన్ని తప్పనిసరి చేయడం సహా అవసరమైన నిబంధనలను రూపొందించే అధికారం ప్రభుత్వానికి ఉందని తెలిపింది. సమీకృత శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) కింద ఆహార పదార్థాల ఉత్పత్తి కాంట్రాక్టులను ఇవ్వడానికి మహారాష్ట్ర ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టింది. తయారీదార్లు కొన్ని రకాల ఆటోమేటెడ్ యంత్రాలు కలిగి ఉండటంతో పాటు గత మూడేళ్లలో రూ॥ కోటి టర్నోవర్ కలిగి ఉండాలని ప్రభుత్వం స్పష్టంచేసింది. ముడిపదార్థాల మోతాదునూ నిర్దేశించింది. దీన్ని 'షగున్ మహిళా ఉద్యోగిక్ సహకారి సంస్థ మర్యాదిత్' అనే స్వచ్ఛంద సంస్థ తొలుత బొంబాయి హైకోర్టులో సవాల్ చేసింది. పిటిషనర్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో స్వచ్ఛందసంస్థ సుప్రీంను ఆశ్రయించింది. ఇక్కడా వారికి చుక్కెదురైంది. "సదరు ఉత్పత్తుల్లో ముడిపదార్థాలు అవసరమైన పాళ్లల్లో వాడాల్సిన బాధ్యత ఉత్పత్తిదారులపై ఉంది. నిజానికి ప్రతి ఆహార ఉత్పత్తిలోనూ ఈ కచ్చితత్వాన్ని పాటించాల్సిన అవసరం ఉంది." అని జస్టిస్ అల్తామస్ కబీర్, జస్టిస్ ఎస్ఎస్ నిజ్జార్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో ఆహార ఉత్పత్తులను తీసుకునే వారంతా శిశువులు, పాలిచ్చే తల్లులు కావడం వల్ల పూర్తిస్థాయిలో యంత్రాలు కలిగిన కార్మాగారాలు అవసరమని తీర్పు రాసిన జస్టిస్ నిజ్జార్ చెప్పారు. దీనివల్ల తయారీలో ఆహార పదార్థాలకు చేతులు తగలకుండా ఉంటాయని తెలిపారు. రూ.కోటి టర్నోవర్ షరతుపెట్టడం నిర్హేతుకం కాదని, నిజానికి అది చాలా అవసరమని చెప్పారు. కాంట్రాక్టు దక్కించుకున్న సరఫరాదారు... ప్రభుత్వం నిబంధనలకు కచ్చితంగా పాటించాలన్నారు.

**జాతకమూ ఆమోదయోగ్యమన సాక్ష్యమే కానీ... దాని వాస్తవికత నిరూపణ బాధ్యత ఆ వ్యక్తిదే...**

ఒక వ్యక్తి పుట్టిన తేదీని నిర్ధారించడానికి జాతకం కూడా ఆమోదయోగ్యమైన సాక్ష్యమేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అయితే, సదరు జాతకచక్రం నూటికి నూరుపాళ్లు కచ్చితమైనదీ.. దాని వాస్తవికతను నిరూపించే పూర్తి బాధ్యత మాత్రం వ్యక్తిదే అవుతుందని పేర్కొంది. జస్టిస్ ముకుందకం శర్మ, జస్టిస్ అనిల్ దవేలతో కూడి ధర్మాసనం ఈ మేరకు తీర్పు చెప్పింది. వ్యక్తి వయసునిర్ధారణ విషయంలో జాతకం అత్యంత బలహీనమైన సాక్ష్యమనీ.. అయితే, దాని వాస్తవికతను నూటికి నూరు పాళ్లు కచ్చితంగా నిరూపించాల్సిన గట్టిబాధ్యత మాత్రం ఈ వ్యక్తిదే అని ఇది వరకు పేర్కొన్న విషయాన్ని ఇప్పుడూ పునరుద్ఘాటిస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. జస్టిన్.ఎం.మాణికం అనే కిందికోర్టు జడ్జి వయోనిర్ధారణ కేసులో మద్రాసు విచారిస్తూ సుప్రీం కోర్టు ఈ వ్యాఖలు చేసింది. తన పుట్టిన తేదీని మార్చాలంటూ... జాతకాన్ని సాక్ష్యంగా పేర్కొంటూ జస్టిస్.మాణికం 1993 నుంచీ న్యాయపోరాటం చేస్తున్నారు. ◆

---

జనాభా సాకుగా చూపినా అంతకంతకూ ప్రభుత్వం అక్షరాస్యత మెరుగుకు తీసుకున్న చర్యలు సఫలం కాలేదనే చెప్పవచ్చు. వయోజన విద్యాపథకం, ఉచిత నిర్భంద విద్య అమలు, ఓపెన్‌స్కూళ్ళ వంటి ప్రయోగాత్మక పథకాలు అమలులో చతికిలబడి కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నాయనే విషయం వెల్లడవుతోంది. గణాంకాలతో మోగుతోన్న ప్రమాద ఘంటికలను ప్రభుత్వం పెడచెవిన పెడ్తోంది. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న అస్థవ్యస్థ పరిస్థితులతో విద్యలో మనం మరింత అధోగతికి చేరనున్నామనే విషయం సుస్పష్టమే. అభివృద్ధిలో అట్టడుగున ఉన్న బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లు మనకంటే ఒకడుగు ముందే ఉండటం మన భవిష్యత్‌ను కళ్ళముందుంచుతోంది. గత పదేళ్ళలో అక్షరాస్యతా శాతం 7.19శాతం మాత్రమే వృద్ధిరేటు రాష్ట్రంలో నమోదయ్యింది. కాగా మన రాష్ట్రంలో జిల్లాల వారీగా అక్షరాస్యత ప్రగతి ఇలా ఉంది. ఈ గణంకాలను ప్రఖ్యాత సామాజిక ఆర్థిక అధ్యయన కేంద్రం (సెస్) వెల్లడించింది. 2008లో మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ మానవాభివృద్ధి నివేదికను విడుదల చేసిన ఈ సంస్థ తాజాగా రెండో దఫా ఈ నివేదికను విడుదల చేసింది. ■

# 'నల్ల' కుబేరులు 700 మంది

## ఫ్రాన్స్ నుంచి అందిన జాబితా?

- జెనీవాలోని హెచ్ఎస్‌బీసీ బ్యాంకులో రహస్య ఖాతాలు
- మూడువేల కోట్లకు పైగా నల్లధనం
- అందరికీ ఐటీ శ్రీముఖాలు మొదలు
- ముగ్గురు ఎంపీలకు సమన్లు?
- అటువంటిదేమీ లేదన్న సీబీడీటీ
- పేర్లు బయటపెట్టండి : బీజేపీ
- కొంచెం టైమ్ పడుతుంది : ప్రణబ్

విదేశీ బ్యాంకుల్లో నల్లధనం దాచుకున్న దాదాపు 700 మంది అపర కుబేరుల జాబితాను భారత ప్రభుత్వానికి ఫ్రాన్స్ అందజేసింది. వారి వివరాలతో కూడిన సీడీ ప్రభుత్వానికి అందిందన్న సమాచారం రాజధానిలో కలకలం రేపింది. ఆ జాబితాలో పలువురు రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు ఉన్నట్లు తెలుస్తోంది. జెనీవాలోని హెచ్ఎస్‌బీసీ బ్యాంకుల్లో రహస్యఖాతాలు ఉన్న 700 మంది భారతీయుల పేర్లు ఆ జాబితాలో ఉన్నట్లు సమాచారం. ఈ ఒక్క బ్యాంకులోనే భారతీయులకు చెందిన దాదాపు రూ. 3,000 కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ జాబితాలో ఉన్న కొంతమంది నివాసాలపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) దాడులు జరిపినట్లుగా కూడా వార్తలు వచ్చాయి. అందులో ముగ్గురు ఎంపీలు కూడా ఉన్నట్లు సమాచారం. హర్యానా, ఉత్తరప్రదేశ్, కేరళలకు చెందిన ముగ్గురు ఎంపీలకు సమన్లు జారీ అయ్యాయని ఛానళ్లలో కథనాలు ప్రసారమయ్యాయి. ఢిల్లీలోని కార్యాలయానికి హాజరై జెనీవా ఖాతాలలోని డబ్బు గురించి వివరాలు చెప్పాలంటూ సమన్లు జారీ అయ్యాయని ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే నల్లధనం కేసుల్లో దర్యాప్తు కోసం ఎంపీలకు సమన్లు పంపించినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని సీబీడీటీ విభాగం తెలిపింది. ఈ మేరకు అది ఒక ప్రకటన విడుదల చేసింది.




మరోవైపు నల్లధనం కేసుల్లో ఉన్నవారికి ఆదాయపు పన్ను శాఖ నోటీసుల జారీ ప్రక్రియను ప్రారంభించింది. ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) కి అనుబంధంగా ఉన్న డైరెక్టరేట్ ఆఫ్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ (డీసీఐ) నల్లకుబేరుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నదని, అందరికీ నోటీసులు జారీ అవుతున్నాయని అధికారవర్గాలు పేర్కొన్నాయి. కానీ ఫ్రాన్సునుంచి సీడీ అందినట్లుగా వచ్చిన వార్తలను ఆ వర్గాలు ధ్రువీకరించలేదు. విచారణ ప్రారంభమైన తర్వాత వారి వివరాలను బైటపెడతామని ఆర్థికమంత్రి ప్రణబ్ ముఖర్జీ వెల్లడించారు. స్విస్‌బ్యాంకు ఖాతాలపై వివిధ దేశాల నుంచి రహస్య సమాచారం అందుతున్నదని, దానిని క్షుణ్ణంగా పరిశీలించిన మీదట వ్యక్తులకు, సంస్థలకు ఈ నోటీసులు పంపిస్తున్నారని అధికారవర్గా లంటున్నాయి. వారి నుంచి సమాచారం అందగానే దర్యాప్తు ప్రారంభమౌతుంది. కోర్టులో విచారణ కూడా మొదలవుతుంది.

ప్రస్తుతమున్న ఒప్పందం ప్రకారం ఈ కేసుల్లో ఐటీ శాఖ విచారణ ఎదుర్కొంటున్న వారి పేర్లను తాము ఈ దశలో బైటపెట్టలేమని ప్రణబ్ ముఖర్జీ చెప్పారు. నల్లధనంతో సంబంధమున్న పారిశ్రామికవేత్తలు, ఎంపీల సమాచారం ప్రభుత్వానికి అందిందా అన్న విలేకరుల ప్రశ్నకు ప్రణబ్ పై విధంగా బదులిచ్చారు. విదేశీ బ్యాంకుల్లో ఖాతాలున్న భారతీయులకు సంబంధించి ఫ్రాన్స్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి సమాచారం అందిందని ప్రణబ్ గతంలో చెప్పారు. 69 కేసుల్లో లెక్కలు చూపని రూ. 397.17 కోట్ల ఆదాయం ఉన్నట్లు తేలిందని, వారు రూ. 30.07 కోట్ల మేర పన్నులు కూడా చెల్లించారని ప్రణబ్ తెలిపారు. నల్లధనం కేసుల్లో త్వరలోనే న్యాయపరమైన చర్యలు ప్రారంభించాలని డీసీఐ భావిస్తోంది. ఇంకా అదనపు సమాచారం కోసం సోదాలు, సర్వేలు జరపాలని కూడా ఈ విభాగం భావిస్తున్నట్లు సమాచారం. ■

# ఉమ్మడి ప్రవేశ వైద్య పరీక్ష ప్రయోజనకరమే

**ప్రజా సమస్యలు ప్రతిస్పందనలు**



అండర్ గ్రాడ్యుయేట్ వైద్యవిద్యకు జాతీయ అర్హత మరియు ప్రవేశ పరీక్ష (ఎన్ఇఇటి)ని నిర్వహించాలని భారత వైద్య మండలి (ఎంసీఐ) తీసుకున్న నిర్ణయాన్ని లోక్‌సత్తా పార్టీ స్వాగతించింది. "ఉమ్మడి ప్రవేశపరీక్ష వల్ల విద్యలో ప్రమాణాలు పెరగటమేకాకుండా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు దేశంలో మరిన్ని ఎక్కువ సీట్లు దక్కించుకునే అవకాశం లభిస్తుంది".

దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లోని 15శాతం సీట్లను జాతీయ కోటా కింద పక్కనపెట్టి వాటిని అఖిల భారత ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా భర్తీ చేయాలని 27 ఏళ్ల క్రితం సుప్రీంకోర్టు సూచించింది. అయితే జాతీయ కోటా కింద 15 శాతం సీట్లను కేటాయించేందుకు ఆంధ్రప్రదేశ్, జమ్మూకాశ్మీర్ ముందుకు రాలేదు.

ఐఐటి ప్రవేశం కోసం జేఈఈ వంటి అన్ని పోటీ పరీక్షలకు హాజరవుతున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు అన్ని సందర్భాలలో అత్యుత్తమ ప్రతిభనే చూపుతున్నారు. జనాభాలో వారి వాటా కంటే ఎక్కువ సీట్లనే ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సాధించుకుంటున్నారు. "సాంకేతికవిద్యాకళాశాలల్లో సీట్లకు డిమాండ్ విపరీతంగా పెరగటం, విద్యార్థుల శిక్షణకు కోచింగ్ సెంటర్లు ఇబ్బడిముబ్బడిగా పెరగటం రాష్ట్ర విద్యార్థుల విశేష ప్రతిభా ప్రదర్శనకు అద్దం పడుతున్నాయి. అయితే, ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రాతిపదికన బైటి విద్యార్థులకు మన రాష్ట్రం సీట్లు కేటాయించకపోవటం వల్ల ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సత్తా ఉన్నా రాష్ట్రం వెలుపల ఉన్న వైద్యకళాశాలల్లో సీట్లు పొందలేకపోతున్నారు".

ఇంటర్మీడియెట్‌ను తెలుగులో పూర్తి చేసిన విద్యార్థులు నష్టపోకుండా ప్రవేశ పరీక్షను తెలుగులో కూడా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి. అలాగే ప్రశ్నాపత్రాలలో ఉపయోగించిన సాంకేతిక పదాలు తెలుగు అకాడమీ పాఠ్యపుస్తకాలలో ఉపయోగించిన పదాలకు అనుగుణంగా ఉండాలి. ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహించే సంస్థతో చర్చించేందుకు తెలుగు అకాడమీ, ఇంటర్మీడియెట్ బోర్డు నుంచి ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలి.

ప్రామాణికమైన ప్రవేశ విధానం వల్ల ఉన్నత విద్య నాణ్యతా ప్రమాణాలు పెరుగుతాయి. "కాలం చెల్లిన, సంకుచిత ధోరణుల్ని విడిచిపెట్టి క్రమంగా జాతీయ దృక్పథంవైపు మళ్లాలని లోక్‌సత్తా పార్టీ కోరుతున్నది.

## సామాన్యులకు భారం కానున్న ఫీజుల తీర్పు

రాష్ట్రంలోని ప్రైవేటు వృత్తివిద్యా కళాశాలల్లో కన్వీనర్, యాజమాన్య కోటా తేడాలేకుండా మొత్తం విద్యార్థులందరికీ ఒకే ఫీజు విధానం అమలు చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు మీద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పీలుకు వెళ్లాలని లోక్‌సత్తా పార్టీ కోరింది.

హైకోర్టు తీర్పును అమలు చేస్తే... ఏడాదికి రూ. 1లక్ష దాటి ఆదాయం ఉండి కన్వీనర్ కోటాలో సీట్లు తెచ్చుకుంటున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈబీసీ ఇలా అన్నితరగతులవారికీ ఏటా అదనంగా కనీసం రూ. 20,000 అదనపు భారం పడుతుంది. ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకం అమలుతో ప్రైవేటు కళాశాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగినందువల్ల ఒక్క విద్యార్థికి కూడా అదనంగా ఫీజు రీ ఇంబర్స్ చేయకుండానే ప్రభుత్వం మీద అదనంగా ఏటా రూ. 700కోట్ల భారం పడుతుంది. ఫీజుల మొత్తం పెరుగుతున్నకొద్దీ అవినీతికి పాల్పడే అవకాశం పెరుగుతుంది. ఈ అంశాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని హేతుబద్ధమైన, సమగ్రమైన వాదనలతో హైకోర్టు తీర్పు మీద ఉన్నత కోర్టులో న్యాయపోరాటం చేయాలని లోక్‌సత్తా పార్టీ విజ్ఞప్తి చేస్తుంది. ■

# చిలకలూరిపేట కార్యకలాపాలు

## తాగునీరు కలుషితం కాకుండా చూడాలి



మున్సిపల్ కుళాయిల నుంచి వచ్చే నీరు పూర్తిగా కలుషితమై ఉందని సంబంధింత అధికారులు సమస్యను సత్వరమే పరిష్కరించి మంచినీరు అందేవిధంగా చేయాలని కోరుతూ పట్టణంలోని 21 వార్డు జాగుపాలెం ప్రజలు లోక్‌సత్తా పార్టీ నాయకులు మాదాసు భానుప్రసాద్ అధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద బైటాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. కలుషిత నీరు త్రాగడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురౌవుతున్నారని అన్నారు. తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో పి.నాగేశ్వరరావు, ఎ.శివకుమారి, దీపాల శేషగిరి, డి.అరుణకుమారి, ఎస్.శారద, కె.సాంబయ్య, టి.మురళి, పి.శ్రీనివాసరావు, డి.కోటేశ్వరరావు, డి.లక్ష్మి, జి.కామేశ్వరి, పి.అంజలిదేవి, క్రాంతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార కార్యక్రమాలకే పరిమితమైన ప్రభుత్వం ప్రభుత్వ వసతి సేవలను మెరుగుపరచండి.




ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ప్రచార కార్యక్రమాలకే పరిమితమైందని లోక్‌సత్తా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాదాసు భానుప్రసాద్ విమర్శించారు. లోక్‌సత్తా నాయకులతో కలిసి 30 పడకల ప్రభుత్వాస్పత్రిని ఆయన సందర్శించారు. ప్రభుత్వాస్పత్రిలోని పరిస్థితులపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో అంబులెన్స్ ఉన్నా మరమ్మతులకు గురై నడిచే పరిస్థితి లేదన్నారు. జనరేటర్ పని చేయడం లేదన్నారు. అనంతరం 'ప్రజల ఆరోగ్యం-ప్రభుత్వ కనీస బాధ్యత, రోగుల పట్ల నిర్లక్ష్యం వీడండి. అనే ప్లెక్సీని ఆస్పత్రి ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు ఎం.ప్రసాద్, రజాక్, రియాజ్‌బాషా, నాగరాజు, మాధవరావు, నిహార్ పాల్గొన్నారు.

## లోక్‌సత్తా సభ్యత్వ నమోదు కార్యక్రమం




**శ్రీకాకుళం, పాలకొండ :** స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ ఆవరణలో లోక్‌సత్తా పార్టీ ప్రాథమిక, క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. విద్యావంతులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఉత్సాహంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. లోక్‌సత్తా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఓటు అనే ఆయుధంతో దేశానికి దిశా, నిర్దేశం చేసేది యువతేనన్నారు. కార్యక్రమంలో యువసత్తా జిల్లా ఉపాధ్యక్షులు జడ్డు బాలరాజు, పాలకొండ మండలం కన్వీనర్ బెజ్జిపురం చిన్నంనాయుడు, రేగిడి మండల కన్వీనర్ సత్యనారాయణ, లోక్‌సత్తా ఉద్యమసంస్థ కన్వీనర్ బుడుమూరు సూర్యారావు, పామోటి వైకుంఠరావు, రాధాకృష్ణ, చిన్నారావు తదితరులున్నారు.

# ప్రకాశం జిల్లాలో యువసత్తా కార్యకలాపాలు

## మౌలిక సదుపాయాల కోసం పోరాటం



**గుర్రాల కాలనీ (అద్దంకి) :** శివారు కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం లోక్‌సత్తా అలుపెరుగని పోరాటం చేస్తుందని యువసత్తా రాష్ట్ర కార్యదర్శి దోసపాటి రాము అన్నారు. అద్దంకిలో గుర్రాలకాలనీ, ఎరుకల కాలనీల్లో పార్టీ బృందం పర్యటించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. తాగునీరు కలుషితంగా సరఫరా అవుతుందనీ, వీధిదీపాలు, మురుగుకాలువల సమస్య తమను వేధిస్తున్నాయని కాలనీవాసులు బృందానికి వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయినా మద్యంగానీ, నగదుగానీ పంచితే కాలనీ మహిళలతో బుద్ధి చెప్పిస్తామని పట్టణంలోని గుర్రాలకాలనీ, ఎరుకలకాలనీల వాసులు ప్రమాణం చేశారు. లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో రెండురోజులు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సమావేశంలో గుంటూరు జిల్లా మహిళాసత్తా నాయకురాలు లలితకుమారి స్థానిక లోక్‌సత్తా నేత యర్రా సాంబశివరావు, కొల్లా రామాంజనేయులు, వేణుగోపాల్, నారాయణ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలంటే భయపడొద్దు





**అద్దంకి అర్బన్ :** ప్రస్తుత రాజకీయాలకు చూసి నిరాశపడాల్సిన పనిలేదని విద్యార్థులను భావి భారత రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దేందుకే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యువసత్తా రాష్ట్ర కార్యదర్శి దోసపాటి రాము తెలిపారు. పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో యువసత్తా కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్రాంత అర్జేడీ డాక్టర్ యూ దేవపాలన మాట్లాడుతూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో చెన్నయ్య, ధూళిపాళ్ల హనుమంతరావు పాల్గొన్నారు.

## ఒక్కరూపాయికే కిలోబియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జేపీ

**బాలానగర్ :** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఒక్కరూపాయికే కిలో బియ్యం పథకాన్ని బడుగు, బలహీన వర్గాలు సద్వినియోగించుకోవాలని కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే జయప్రకాష్‌నారాయణ్ సూచించారు. బాలానగర్‌లోని ఫిరోజ్‌గూడ షాపునెం. 271లో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డేపల్లి నర్సింగ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జయప్రకాష్‌నారాయణ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఒక్కరూపాయికే కిలో బియ్యం పథకాన్ని అలాగే ప్రతి కుటుంబానికి కనీస మౌలిక వసతులు ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు అందేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సర్కిల్ అసిస్టెంట్ సివిల్ సప్లయ్ ఆఫీసర్ శ్రీనాధ్, కూకట్‌పల్లి నియోజకవర్గం లోక్‌సత్తా అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, లోక్‌సత్తా యువజన నాయకులు ప్రమోద్, ప్రసాద్, కాంగ్రెస్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ వై. నాగేశ్వర్‌రావు. కాంగ్రెస్ మహిళా నాయకురాలు పుష్పారెడ్డి సింగజోగి కృష్ణ పాల్గొన్నారు.

# అనంతపురంలో పార్టీ కార్యకలాపాలు

## అనంతపురంలో గ్రామీణ కార్యక్రమాలు



**శింగనమల :** అక్టోబరు నెల 16, 17 తేదీలలో శింగనమల నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రంలోని భద్రంపల్లి గ్రామంలో తీవ్రమైన మంచినీటి ఎద్దడి వుండడం వలన ఆ గ్రామస్థులను కలిసి వారందరి సంతకాలు సేకరించి కలెక్టర్ గారిని కలిసి సమస్యను పరిష్కరించడం కోసం ప్రయత్నాలు జరిగాయి. ఇందులో భాగంగా రెండు మండలాల్లో నష్టపోయిన వేరుశనగ పంటపొలాల్ని సందర్శించడం జరిగింది. గార్లదిన్నె మండలంలో, గార్లదిన్నెకు సంబంధించిన ప్రముఖ ఒంగోలు జాతి పశువుల రాష్ట్రస్థాయి పోటీకి ఎప్పుడు వెళ్ళేపెద్ద కొట్టాల శివనాగిరెడ్డి, కంచిరెడ్డి శివారెడ్డి గారిని కలిసి అభినందించడం వారి వివరాలు సేకరించాం. ఈ మండలంలోని తిమ్మప్పపల్లి, ఎస్సీ కాలనీ, సంజీవపురం, యర్రగుంట్ల డ్యాం గ్రామాలలో మహిళాసంఘాలను, రైతులను కలవడం జరిగింది. తిమ్మప్పపల్లి ఎస్సీ కాలనీలో రోడ్డు సమస్యను స్థానిక ఆర్‌డిఓ దృష్టికి తీసుకురావాలని నిర్ణయం జరిగింది. ఆ ప్రయత్నాల్లో స్థానిక నాయకత్వం వుంది. మహిళాసంఘాలను కలిసి రెండు గ్రామాల్లో కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణ వ్యవహారాల ఇంచార్జీలు కే. గీతామూర్తి, ఈద చెన్నయ్యలతో పాటు అనంతపురం జిల్లా అధ్యక్షులు డా॥ శ్రీనాథ్, జిల్లా కార్యదర్శి, వన్నూరప్ప, అనంతపురం పట్టణ అధ్యక్షులు, నిజాంవలి, ఇస్మాయిల్, అమర్‌నాథ్ తదితరులు జిల్లా మహిళాసత్తా అధ్యక్షురాలు సరస్వతి, సత్యమ్మ, వెంకటలక్ష్మి, శింగనమల మహిళాసత్తా అధ్యక్షురాలు, రాఘవేంద్రమ్మ, పెద్దక్క, శింగనమల ఇంచార్జీ నాగేంద్ర రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతను కరువు జిల్లాగా ప్రకటించాలి



**రాయదుర్గం :** అనంతపురాన్ని కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బీ.బాబు అధికారులను కోరారు. స్థానిక తహసిల్దారు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రత్యేకాధికారి ఈశ్వరయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తిప్పేస్వామి, అబ్దుల్లా, లోకేష్, ఈశ్వర్‌రెడ్డి ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికలపై కార్యకర్తలకు శిక్షణ



**రాయదుర్గం :** రాయదుర్గం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన లోక్‌సత్తా పార్టీ కార్యకర్తలకు స్థానిక పార్టీ కార్యాలయంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. పార్టీ తాలూక అధ్యక్షులు బాబు అధ్యక్షతన జరిగిన శిక్షణ శిబిరంలో రాష్ట్ర శిక్షణ అధికారి సోల్కర్‌రెడ్డి పాల్గొన్నారు. శిబిరంలో ఆయన మాట్లాడుతూ రాబోవు రాష్ట్ర మున్సిపల్ ఎన్నికలను ఎదుర్కోనే శక్తి లేక కేవలం తన పార్టీ ప్రయోజనాలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలను

# జేపీని కలిసిన తిరుపతి రేషన్ డీలర్లు



చిత్తూరు జిల్లా తిరుపతి నియోజకవర్గంలోని మహిళాసత్తా ఆధ్వర్యంలో, తిరుపతి చౌకధరల దుకాణ మహిళా డీలర్ల అసోసియేషన్ అధ్యక్షురాలు రాజేశ్వరమ్మ, కార్యదర్శి బిందుశ్రీ మరియు పలువురు ఇతర డీలర్లు హైదరాబాద్‌లోని లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర మహిళాసత్తా అధ్యక్షురాలు ఎన్. సరోజాదేవి సమక్షంలో 'లోక్‌సత్తా పార్టీ' జాతీయ సమన్వయకర్త శ్రీ జయప్రకాష్ నారాయణ్ గారితో సమావేశమై వినతిపత్రం అందజేయడం జరిగింది.

రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలోలాగా తమ పౌరసరఫరాల శాఖ 'చౌకధరల దుకాణా'లలో కూడా ప్రభుత్వం అందించే బియ్యం, చక్కెర, కిరోసిన్, పామాయిల్‌తోపాటు ఇతర 'నిత్యావసర సరుకుల్ని కూడా అమ్ముకోనివ్వాలని, రెండుమూడు నెలలకోసారి నాణ్యత లేకుండానే కందిపప్పును తమకు అంటగట్టి అమ్మాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందని, ప్రభుత్వం తమకు ఇచ్చేదానికంటే రూ. 10తక్కువకే మొదటిరకం కందిపప్పును తాము తెచ్చి అమ్ముతుంటే నిత్యావసర సరుకులు బంద్ చేస్తామని బెదిరిస్తున్నారని' డీలర్లు ఫిర్యాదు చేశారు. వారి డిమాండ్లు న్యాయబద్ధమైనవేనని, నాసిరకం సరుకుల్ని కొనాలని ప్రభుత్వం ఎటువంటి పరిస్థితులలో ఒత్తిడి చేయకూడదని, రేషన్ షాపులలో ప్రజలకు అవసరమైన, నాణ్యమైన సరకుల్నే అమ్మాలని జేపీ అన్నారు. రేషన్ డీలర్ల డిమాండ్లను పౌరసరఫరాల శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జయప్రకాష్ నారాయణ్ వారికి హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో రాష్ట్ర మహిళాసత్తా నాయకులు యస్. మనోరమ, ఓ. శ్రీదేవి, చిత్తూరు జిల్లా యువసత్తా అధ్యక్షులు సాయినధ్ రెడ్డి, అధికార ప్రతినిధి నాగేశ్వరరావు మరియు **డీలర్లు** : ధనలక్ష్మి, పుష్పాంజలి, విజయ, సుగుణ, కవలమ్మ, మనెమ్మ, పుష్ప, పద్మావతమ్మ, ఉమ, రెడ్డెమ్మ, మహేశ్వరి, లోక్‌నాధం, గోపాల్ సుధాకర్ నాయక్, రామకృష్ణ నాయక్, హరి నాయక్, నాగరాజు శెట్టి, విష్ణునాధ్ శెట్టి శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి కూడా వాయిదా వేసిందన్నారు. రాష్ట్రంలో 40 మున్సిపాలిటీలలో పార్టీ కార్యకర్తలకు రాజకీయ శిక్షణ ఇస్తున్నామన్నారు. లోక్‌సత్తా పార్టీ ఇతర పార్టీలా కాదని, అవినీతి ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అబ్దుల్లా, రియాజ్, లోకేష్, కుమార్, నాగరాజు, ఈశ్వర్ రెడ్డి, తిప్పేస్వామి, వెంకటసుబ్బయ్య, నాగేంద్ర, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పౌరసమాజ చైతన్యంతోనే అవినీతి అంతం

**హైదరాబాద్, జేఎన్‌టియూ :** అవినీతి నిర్మూలనకు చట్టాలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేస్తే దేశంలో పీకల్లోతు కూరుకుపోయిన అవినీతిని పారద్రోలవచ్చని, కేవలం చట్టాల ద్వారానే అవినీతిని నిర్మూలించలేము అంతిమంగా పౌరసమాజ చైతన్యంతో అవినీతి అంతానికి దోహదపడుతుందని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు రామ్మోహన్‌రావు అన్నారు. అవినీతి నిర్మూలన, ప్రస్తుత చట్టాలు అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం, దేశంలో ఎటు చూసిన అవినీతి రాజ్యం ఏలుతుందని పేర్కొన్నారు. ఇటువంటి దాన్ని మొగ్గలోనే తుంచేయాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో బొంతు సాంబిరెడ్డి, శేషగిరిరావు, కొండల్‌రెడ్డి, శ్రీధర్ శ్రీనివాస్, సురేష్, భవాని, జీవన లత, కృష్ణ, కృష్ణారావు, రామలింగేశ్వరరావు, రామలింగారెడ్డి, మహేశ్వరరావు , విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




కాకినాడలో దుర్గా సోము ఛారిటబుల్ ట్రస్ట్
అధినేత సోము ప్రసాద్‌ను సత్కరిస్తున్న డా॥ జేపీ



కాకినాడలో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బృంద చర్చలు





అనంతపురం జిల్లా యర్రగుంట్ల గ్రామంలో రైతులను కలిసిన లోక్‌సత్తా బృందం



కూకట్‌పల్లిలో రూపాయికే కిలో బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న డా॥ జేపీ




మహిళా సమస్యలను గురించి చర్చిస్తున్న జేపీ



వైబిఐ విద్యార్థులతో డా॥ జయప్రకాష్ నారాయణ్

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2010-12








**కాకినాడలో జరిగిన లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం**

To,

**Book-Post**
PRINTED MATTER

If not delivered please return to:

**Lok Satta Times**
H.No. 5-10-180/A&A1,
Band Lanes, Hill Fort Road,
Hyderabad- 500 004.

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad